HINDI TANFOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 52

విజయవాడ, శుక్రవారం 23-5-1969 THE ANDHRA PATRIKA ఉదయం * 6 పుటలు : 12 పైసలు

మహాభృంగరాజ తైలము
తెల్లవెంట్రుకలను కాలనివడదు
శిరస్సును చల్లగా నుంచును

గుంటూరుజిల్లా బాపట్ల, ఒంగోలు తాలూకాలలో 600 మంది మృతి

నీలాయపాలెంలో 300 మంది, తిమ్మసముద్రంలో 200 మంది జలసమాధి

రేపల్లెవద్ద సముద్రంలో 25 మంది జాలర్ల గల్లంతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) చీరాల, మే 22—

తుఫాను కారణంగా బాపట్ల, ఒంగోలు తాలూకాల్లో మరణించినవారి సంఖ్య సుమారు 600కు పెరిగింది. చీరాలకు ఆరుమైళ్ళ దూరంలో వున్న తిమ్మసముద్రంలో 75 కుటుంబాలకు చెందిన 2 వందల మంది మృతిచెందారు. ఆ గ్రామంలో ఒకే ఒక వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు.

పెదగంజాంలోనూ, నీలాయపాలెంలో మృతుల సంఖ్య 185 నుంచి 300 కు పెరిగింది. చీరాలకు 8 మైళ్ల దూరంలో ఉన్న స్వర్ణలో నాగార్జునసాగర్ కాల్వలో పనిచేస్తున్న 30 మంది కార్మికులు మరణించారు.

చీరాలకు 10 మైళ్ల దూరంలోగల కడవకుదురులో ఆరుగురు బాలలు సహా 14 మంది మరణించారు. పాలిచోలు వద్ద నీలాయపాలెంలో బియ్యంకోసం వెడుతూ గుండేరు మురుగు కాల్వ దాటుతూ, ఇద్దరు మరణించారు.

తిమ్మ సముద్రం, కారంచేడు, స్వర్ణ, వంతరావురు గ్రామాలు జల మధ్యలో ఉన్నాయి. ఆహార నిల్వలు పూర్తిగా అయిపోయాయి. ఇతర ప్రాంతాలనుంచి సహాయం అందడంలేదని అక్కడనుంచి వచ్చినవారు చెప్పారు.

విమానంనుంచి జారవిడుస్తున్న అన్నం పొట్లాలు తుఫాన్ బాధిత ప్రజలకు అందటం లేదు. అక్కడకుదురులోగల సైన్యానికిమాత్రమే అవి అందుతున్నవని ఇక్కడ పలువురు చెప్పారు.

గుంటూరు జిల్లా, జిల్లాలోని యితర ప్రాంతాలకు పంపారి బస్సులు ఇంకా పునరుద్ధరింపబడలేదు. పోస్నూరు—బాపట్ల మధ్య 10 మైళ్ల ప్రాంతంలో రోడ్డు వెంబడి గ్రామాలు, పొలాలు జలమయమై పోయాయి.

ఎటు చూచినా మహానది వలె వాసీరు కనిపిస్తున్నది. గ్రామీణులు సహాయం అందక ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ఇచ్చు ఆర్థిక సహాయం, రాజకీయపోరాట రంగంలోకి దిగడంవల్ల తుఫాను బాధితులకు సక్రమంగా అందడేమోనని పలువురు భీతి చెందుతున్నారు.

చీరాల సహకార మార్కెటింగ్ సొసైటీ వారి గిడ్డంగిలో గల సుమారు 2 లక్షల రూపాయల విలువైన పొగాకు గంగపాలైనాయి. చీరాలలో అయిదు వేల ఇళ్లు కూలిపోయాయి.

అపార ప్రాణనష్టం సంభవించిన నీలాయపాలెం, తిమ్మసముద్రం, కారంచేడు, స్వర్ణ గ్రామాలకు వెళ్లడానికి ఎట్టి సౌకర్యాలు లేవు.

బాపట్ల తాలూకా పెదగంజాం శివారు, నీలాయపాలెం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయి, ఆ ఒక్క గ్రామంలోనే 185 మంది మరణించారు. ఒంగోలు సబ్‌కలెక్టరు రాఘవేంద్ర లెక్కప్రకారం 80 శవాలు లెక్కపెట్టారు. తిమ్మసముద్రం శవాలు పనిపాడైనవి. ఆ గ్రామంలో ఇప్పుడు 26మంది మాత్రమే మిగిలి ఉన్నారు.

సబ్ కలెక్టరు, ఒంగోలు జిల్లా పోలీసు సూపరింటెండెంటు అక్కడికి వెళ్లి సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు.

పెదపాలెం దగ్గర పేలపేటకు సముద్రం పొడుగు 1½ మైళ్లు 25 మంది ఒక్కరు తప్ప తెలియలేదు.

బాపట్ల తాలూకాలో జనం చనిపోయిన 8 గ్రామాలకు విమానద్వారా ఆహార పొట్లాలు జారవిడుస్తున్నారు.

జిల్లాలో తాత్కాలిక సహాయ కార్యక్రమాలకు 18 లక్షల రూపాయలు కేటాయించారు.

పోస్నూరుమండలం పెద్దపాడలో 24 గంటల పాటువర్షం కురిసి, ఇళ్లు పడిపోయాయి.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ హౌస్ వరదలలో చిక్కుకుపడినవారిని సురక్షిత ప్రాంతాలకు చేరవేసేందుకు బర్కిట్లు, నావలు ఉపయోగిస్తున్నారు.

కాల్వలకు 3500 గండ్లు పడినట్లు అధికార సమాచారం అందింది.

జలప్రళయంలో చిక్కుకుపోయిన 5500 మందిని సురక్షిత ప్రాంతాలకు చేరవేయడానికి వెంటనే నేవీదళ, నీటిమీదనడిచే (డక్) శకటాలను సమకూరుస్తే రక్షణ సంక్షేమ శాఖను రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

వేలాది పశువులు నాశనం

వేలాది పశువులు వాగులలో వంకలలో పడి చచ్చి కొట్టుకొని వస్తున్నాయి.

తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలోనే గంటకు 15, 20 కోట్లవరకు ఉండవచ్చునని అధికారుల అంచనా. కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఎంత నష్టం అయినదీ ఇంకా తెలియలేదు.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి.బి. రాజు వరదప్రాంతాలన్నీ పర్యటించడానికి ఈ మధ్యాహ్నం ఇక్కడినుంచి బయలుదేరారు. సహాయ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమైనాయి.

350 మంది గల్లంతు

బాపట్ల తాలూకాలో

విజయవాడ, మే 22— గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకాలో నీటిలో చిక్కుకున్న 18 గ్రామాలలో సుమారు 350 మంది కనిపించటంలేదని లభించిన సమాచారం తెలిపింది. వీరు బహుశా మరణించి వుంటారేమో అని అనుమానం కలుగుతోంది.

లేక అదృష్టవశాత్తు ఎటికి తెలియకుండా ఎక్కడైనా సురక్షిత ప్రాంతానికు చేరైనా వుండాలి. వీరి సంగతి తెలియలేదు.

గుంటూరు జిల్లాలో పొన్నూరు, అవనిగడ్డ, కొల్లకూరు అవతల పైళ్లకొద్దీ రోడ్డుమీద నీళ్ళు ప్రవహిస్తున్నాయని అందువల్ల వంటకు కంత నష్టం కలిగివుంటుందని రెవెన్యూబోర్డు మెంబరుగారు శ్రీ గురుస్వామి తెలియచేశారు.



విజయవాడ సమీపాన రాయనపాడు వద్ద ఫిలీ గ్రాండ్ ట్రంక్ రైల్వే లైను పూర్తిగా వరదలో మునిగిపోయి ఉన్న దృశ్యం.

'ప్రకృతివెచ్చినష్టం ఐక్యంగా ఎదుర్కొనాలి

రాష్ట్రప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 22: "నేడు రాష్ట్ర ఒకవంక ప్రకృతి సంక్షోభాన్ని, మరొకవంక నూతన కల్పిత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఈ తరుణంలో మనము అంతా కలసికట్టుగా చేయవలసిన కృషి ఎంతైనా వుంది. అవాంతరముగా వచ్చి, ప్రకృతి సంక్షోభాన్ని కాని, తదితర సమస్యలనుగాని మనము సమైక్యతతో ఎదుర్కొని భవిష్యత్తును బాగు చేసుకోవాలి. ఇప్పుడైనా అందరి మంచికే పని చేయాలి. ఇదే రాష్ట్ర ప్రజలకు నా హృదయపూర్వక విజ్ఞప్తి" అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఛార్జ్ హైదరాబాద్ ఆకాశవాణి నుండి తుఫాను పరిస్థితి గురించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను అభ్యర్థించారు.

జూన్ ఒకటవ తేదీ నాటికి కృష్ణా బారేజి నుంచి కాల్వలకి నారుమళ్ల కోసం సాగునీరు వదల వలసిందిగా ఉత్తర్వు జారీ చేశామని ఆయన చెప్పారు.

దెబ్బతిన్న ధాన్యము ఉప్పుడు బియ్యంగా మార్చే విషయము, ఆహార సంస్థ కొనుగోలు చేయుత్పత్తులు మూడు నాలుగు రోజులలో నిర్ణయం చేయడం జరుగుతుందని అన్నారు.

వరద బాధిత ప్రాంతాలను చూడడానికి రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి. రాజు మధ్యనిషేధ శాఖమంత్రి శ్రీ చెనిగళ్ల సత్యనారాయణ, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం, దేవాదాయ మంత్రి శ్రీ రామలింగారాజు, అప్పుడే బయలుదేరి వెళ్లారని కలెక్టర్ల నుండి నివేదికలు పూర్తయి అందగానే ఇతోధికంగా సహాయం అంద జేయబడుతుందనిన్న ముఖ్యమంత్రి చెప్పారు.

"ఈ సమయంలో కేవలము ప్రభుత్వం తీసుకున్న చర్యలతో అంతాకాదు. లైన్స్‌క్లబ్‌లు, రోటరీక్లబ్‌లు, రెడ్‌క్రాస్ వంటి సంస్థలు ఎంతో కొంత సహాయం అందజేయాలి.

తదితర స్థానిక స్వచ్ఛంద సేవా సంఘాలు కూడా ముందుకు వచ్చి తగు సహాయం అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలో తుఫాను వలన ఏర్పిన నష్టానికి రాష్ట్రప్రజలు తమ గాఢ విచారాన్ని వ్యక్త పరచారు. తుఫాను బాధితులకు తమ సానుభూతిని అందజేయమని వారు కోరారు."

"రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి తోడ్పడడానికి ఒక సైనిక పటాలము ఇప్పుడు గన్నవరం చేరుకున్నది. రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. ఆర్. కృష్ణ సహాయంలో మిలిటరీ పడవలు రేపు ఉదయానికి గుంటూరు వెడుతున్నాయి. పరికరాన్ని పూనా నుండి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటాయి" అని ముఖ్యమంత్రి

(మిగతా 2 వ పేజీలో)

ప్రధాని నిధినుంచి రు. లక్ష సహాయం

న్యూఢిల్లీ, మే 22 : ఆంధ్రప్రదేశ్‌లో తుఫాను బాధితుల సహాయార్థం ప్రధానమంత్రి నిధి నుంచి శ్రీమతి ఇందిరాగాంధీ లక్ష రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు.

రాష్ట్రంలోని కోస్తా జిల్లాలలో తుఫానుకు గురి అయిన ప్రాంతాలకు సహాయం అందజేసేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే సహాయం చేయాలని కోరుతూ ఆంధ్రకు చెందిన అయిదుగురు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు లోకసభ వినతిపత్రం సమర్పించినప్పుడు శ్రీమతి గాంధి వారికి పై సమాచారం తెలిపారు.

తాను ముఖ్యమంత్రి నుంచి సమాచారం తెలుసుకుంటున్నానని, తుఫానుప్రభావం గురించి పూర్తి వివరాల కోసం ఎదురు చూస్తున్నానని శ్రీమతి గాంధి ఎం. పి. లకు తెలిపారు.

సహాయ కార్యక్రమాలకుగాను వెంటనే అయిదు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని, సకాలంలో సహాయం అందజేయడం వల్ల ఇబ్బందులు తొలగడమేకాక, కొరత ప్రాంతాలకు రాష్ట్రం ఆహార సరుకులు కొనసాగించవీలవుతుందని పార్లమెంటు సభ్యులు ప్రధానమంత్రిని కోరారు.

శ్రీయుతులు ఎం. తిరుమలరావు, ఎం. శ్రీనివాసరెడ్డి, కె. సూర్యనారాయణ, వై. ఆదినారాయణరెడ్డి, జి. వెంకటస్వామి ప్రధానమంత్రికి ఈ వినతిపత్రం సమర్పించారు.

మొత్తం పరిస్థితిని తెలుసుకొనేందుకు ప్రధానమంత్రి తుఫానుదెబ్బ తిన్న ప్రాంతాలలో పర్యటించాలని, తుఫాను బాధితులకై తీసుకున్న చర్యలన్నిటి పెంపొందించడంలో తోడ్పడాలని వీరు కోరారు. తుఫాను పరిస్థితిని సమీక్షించి పరిష్కరించేందుకు సీనియర్ కేంద్ర అధికారులను పంపాలని కూడా వారు సూచించారు.

—:o:—

వందలాది గ్రామాలలో 5 అడుగుల నీరు

పశుగ్రాసం గంగపాలు

హైదరాబాద్, మే 22: ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్‌కు గురయిన కోస్తా జిల్లాలలో వందలాది గ్రామాలలో ఇంకా అయిదు అడుగుల లోతు నీరు ఉంది.

నర్సాపురంపేట, చిలకలూరిపేట, బాపట్ల ప్రాంతాలలో పది చదరం మైళ్ల మేర జలపర్లనంగా ఉందని విమానంలో పర్యటించిన పి. టి. ఐ. విలేకరి పేర్కొంటున్నారు. తాటి మొవ్వలు మాత్రం గోచరిస్తున్నాయట.

కాలువలకు గట్టుపడి గ్రామాలను, పంటచేలను ముంచివైచాయి. చీరాల పట్టణంలో గుడిసెలపై కప్పులు మాత్రం గోచరిస్తున్నాయి. పల్లపు ప్రాంతాలు జలమయమైనాయి. రోడ్డుపైగా ఇంకా నీరు ప్రవహిస్తూనే ఉన్నది. తెనాలి పట్టణ పరిసరంలో చదునుగుండి పూచ్చడానికి వందలాది ప్రజ పని చేస్తున్నారు. గడ్డి మేటలు కన్పిస్తున్నట్లు తెలియజేయబడుతున్నాయి.

పేరేపాలెం సమీపంలో ఆకాశం పిల్లుల విమానం ద్వారా జారవిడిచారు. ఐ. ఎ. ఎస్. సిబ్బంది అక్కడ చిక్కుకుపోయాయి. విమానం మూడు అడుగుల ఎత్తులకు రాగానే వారు గుడారాలలోనికి ఆశ్రయంలో పెనుగులాడి వచ్చారు.

విజయవాడకు టెలిమ్యూనికేషన్సు సర్క్యూట్, విజయవాడ—గుంటూరు మధ్య మ్యూనికేషన్సు పునరుద్ధరణపని జరిగిందని పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ డి. ఎస్. రావు చెప్పారు.

మద్రాసు, విజయవాడల మధ్య మామూలు సర్క్యూట్లు పనిచేయడం ప్రారంభించబడుతున్నాయి.

విజయవాడ, గుంటూరులో టెలిఫోను లైనుల పునరుద్ధరణ కార్యక్రమం కొనసాగుతున్నది.

గుంటూరు జిల్లాలోని తుఫాను నీటి ప్రాంతాలలో వైద్య సిబ్బందికి జిల్లా మెడికల్ అధ్యక్షులు ఎనిమిది రూపాయల విమాన టికెట్టు—విజయవాడ—గుంటూరు—తెనాలి, గుంటూరు—పీలేరు, గుంటూరు—నర్సరావుపేట ప్రయాణ టికెట్టు ఇచ్చారు.

ఎన్. టి. రామారావు వితరణ

విజయవాడ, మే 22: [illegible] రూపాయలు సహాయ నిధికి [illegible] జిల్లా కలెక్టరు రూ. 10 వేలు అందజేశారు.

విజయవాడలో చవకబియ్యం డిపోలు

రెవిన్యూమంత్రి ఆమోదం

విజయవాడ, మే 22 : విజయవాడలో చవకబియ్యం దుకాణాలు పెట్టడానికి రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి.బి. రాజు ఈ రోజు సాయంత్రం ఇక్కడ తమ ఆమోదాన్ని ప్రకటించారు. తమ వద్ద 2 లక్షల 30 వేల టన్నుల బియ్యం నిల్వ ఉన్నదని అందువల్ల చౌక బియ్యం దుకాణాలకు బియ్యం సరఫరా చేయటం కష్టమైన పని కాదని ఆయన వివరించారు.

శ్రీ రాజు ఈ రోజు సాయంత్రం ఇక్కడ, కెనాల్ అతిథి గృహంలో అధికారులతోను ప్రజా ప్రతినిధులతోను తుఫాను పీడితులకు సహాయానికి సహాయం చేసే కార్యక్రమాలను చర్చించారు. బియ్యం ధర క్వింటాలు పెరిగిందని తుఫాను ప్రతిఫలంగా రెండవ పంట వారికి దెబ్బతిన్న కారణంగా ధరలు పెరుగుతాయనటంలో సందేహం లేదని దాన్ని అరికట్టవలసి తాము ప్రభుత్వం వద్ద నిల్వ ఉన్న నిల్వలను ప్రకటిస్తున్నామన్నారు.

రెండవ పంట తాలూకు ధాన్యం దెబ్బతిన్న కారణంగా మిల్లర్లు ఆ ధాన్యాన్ని కొనటం లేదని, వారిని ఎలాగయినా కొనేటట్లు చేయాలని జిల్లా కలెక్టరు సూచించారు.

(మిగతా 2 వ పేజీలో)

అపోలో అవతరణ విభాగం ప్రయోగం

చంద్రునికి 16 కిలోమీటర్ల దూరంలో పయనించడానికి సిద్ధం

హ్యూస్టన్, మే 22:

అపోలో—10 వ్యోమ నౌకలోని చంద్ర పరిభ్రమణ విభాగం నేడు ఆదివారం విభాగం నుండి విడివడి, చంద్రోపరి లూనికి 16 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమించడానికి ముందుకు దూసుకుపోయింది.

అపోలో—10 చంద్రుని పదవసారి చుట్టి వస్తుందని, ఎవ్వరూ లేని, వ్యోమగాములు జాన్ యంగ్, యూజీన్ నౌక రోదసి విభాగం బాధ్యతను అప్పగించి, అవతరణ విభాగంలోనికి ప్రవేశించారు. వారిరువురూ ఏడున్నర గంటలపాటు చంద్రునికి అతి చేరువగా పరిభ్రమిస్తారు.

రెండు నౌకా చంద్రునికి సుమారు 120 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పుడు సెర్నాన్ అవతరణ భాగానికి సంబంధించిన పాంతెలిదాంశాల నిర్వహణలో 32 అంగుళాల వ్యాసంగల సొరంగం గుండా అవతరణ విభాగంలోనికి ప్రవేశించాడు. అర్ధ గంట తర్వాత కమాండర్ స్టాఫర్డ్ వెళ్లారు.

శ్రీ అవతరణ విభాగం చంద్రునికి 16 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమిస్తుంది. మనిషి చంద్రునికి ఇంత దగ్గరగా వెళ్లటం ఇదే మొదటిసారి.

భూమిపై సిబ్బందితో ప్రసార సంబంధాలు నెలకొల్పుకోవడం సెర్నాన్‌కు మొదట కొంత కష్టమైంది గాని, ఆ తర్వాత ప్రసార ప్రవాహం సరిచేసుకున్నారు. ఆ గమ్మంది

(మిగతా 2 వ పేజీలో)

ఖమ్మం జిల్లాలో 3 తాలూకాలకు దెబ్బ

—జిల్లా కలెక్టరు వివరణ

ఖమ్మం, మే 22 : ఖమ్మం జిల్లాలోని కుంభవృష్టి సంభవించి ఖమ్మం, మధిర, ఎల్లందు తాలూకాలు దెబ్బ తిన్నాయని జిల్లా కలెక్టరు తెలియచేస్తున్నారు.

మే 19, 20 తేదీలలో 20 దుక్కులకు పైగా వర్షం పడిందని, దీనితో పెక్కు ఇళ్లు పడిపోయాయని కూడా ఆయన తెలియచేశారు. తుఫాను బాధితులకు ఆశ్రయం మిద్దె సహాయ పడడానికి తగిన చర్యలు తీసుకున్నామని కూడా ఆయన తెలియచేశారు.

కుంభవృష్టి కారణంగా పొంగి రవళ్ళు, లోక్కుతూ పారుతూ రైలుమంటెడు, రైలు మార్గాన్ని తుడిచిపెట్టిన ఖమ్మం జిల్లాలోని కట్టేరు, పైరాలలో చరదలు తగ్గుముఖం పట్టాయి.

పైరాలో మూడు శవాలు దొరికాయి. అందు ఒకటి స్త్రీ శవం. పండరాలి జాబులు పైరాలో కొట్టుకుపోయాయి.

రైలు ప్రమాదంలో గాయపడి, తొండుగోపురంలో చిక్కుకుపోయిన రైలులో ఉన్న ప్రయాణికులు విడుదలయ్యారు.

వర్షం తగ్గిపోయిన్నప్పటికి ఎంత కాలయినా ప్రయాణం కుదరదు. విజయవాడ మధ్య రైలు పట్టాలు పాడైపోయినవి. [illegible] వారం రోజులు పట్టవచ్చునని భావిస్తున్నారు. తొండుగోపురం వద్ద [illegible] పోయిన రైలును [illegible] తీసుకువచ్చేందుకు ప్రయత్నం జరుగుతున్నది.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, మే 22 : కృష్ణా నది నీటి మట్టం మరింతగా తగ్గినదని అధికారి తీర్మానం ప్రకటించారు.

అపోలో అవతరణ విభాగం ప్రయోగం

చంద్రునికి 16 కిలోమీటర్ల దూరంలో పయనించడానికి సిద్ధం

హ్యూస్టన్, మే 22:

అపోలో—10 వ్యోమ నౌకలోని చంద్ర పరిభ్రమణ విభాగం నేడు ఆదివారం విభాగం నుండి విడివడి, చంద్రోపరి లూనికి 16 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమించడానికి ముందుకు దూసుకుపోయింది.

అపోలో—10 చంద్రుని పదవసారి చుట్టి వస్తుందని, ఎవ్వరూ లేని, వ్యోమగాములు జాన్ యంగ్, యూజీన్ నౌక రోదసి విభాగం బాధ్యతను అప్పగించి, అవతరణ విభాగంలోనికి ప్రవేశించారు. వారిరువురూ ఏడున్నర గంటలపాటు చంద్రునికి అతి చేరువగా పరిభ్రమిస్తారు.

రెండు నౌకా చంద్రునికి సుమారు 120 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పుడు సెర్నాన్ అవతరణ భాగానికి సంబంధించిన పాంతెలిదాంశాల నిర్వహణలో 32 అంగుళాల వ్యాసంగల సొరంగం గుండా అవతరణ విభాగంలోనికి ప్రవేశించాడు. అర్ధ గంట తర్వాత కమాండర్ స్టాఫర్డ్ వెళ్లారు.

శ్రీ అవతరణ విభాగం చంద్రునికి 16 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమిస్తుంది. మనిషి చంద్రునికి ఇంత దగ్గరగా వెళ్లటం ఇదే మొదటిసారి.

భూమిపై సిబ్బందితో ప్రసార సంబంధాలు నెలకొల్పుకోవడం సెర్నాన్‌కు మొదట కొంత కష్టమైంది గాని, ఆ తర్వాత ప్రసార ప్రవాహం సరిచేసుకున్నారు. ఆ గమ్మంది

(మిగతా 2 వ పేజీలో)

తెలంగాణా ప్రజా సమితిలో చీలిక

డాక్టర్ చెన్నారెడ్డిపై పోటీ సమితి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 22

తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి సంగతి నాలుగున్నర సంవత్సరాలుగా పాగుతున్న, ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న తెలంగాణా ప్రజాసమితి. నేడు అదే పేరుతో పోటీగా మరొక సంస్థ వెలియడంతో చీలిపోయింది. ఈ కొత్తసంస్థ కూడా తెలంగాణా పేరుబాటు కోరుతున్నది.

[illegible]

(మిగతా 3 వ పేజీలో)

విజయవాడలో అగ్నిప్రమాదం

విజయవాడ, మే 22: విజయవాడలోని పైకోస్టేషన్ ప్రధాన పేటాత్రి సమీపాన 1.20 లక్షల మేరకు ఆస్తుల్లో అగ్ని ప్రమాదాన్ని సంభవించాయి.



పసికందుల పెన్సిళ్లందుకు
శ్రీగిరిజాగ్రేడ్స్
3,4,5 తరగతులకు
ప్రతిగ్రేడునందు
అన్నిసబ్జెక్టుండుంటాయి!
ఏదో మీప్రతి!

కనబడుటలేదు

3 సం. కుర్రవాడు తప్పిపోయినాడు. గుర్రులు ½ ఇంచి క్రాపింగు. గోధుమ రంగు రెండు పుళ్ళు, కుడి ఎముకొమ్ముక్రింద చింతగింజ పుట్టుమచ్చ కలదు. ఆచూకీ తెలిసినవారు ఈక్రింది అడ్రసుకు వ్రాయవలెను. ఆర్.టి.సి. క్రాలీ, చేబోయిన మంగారావు, కైకలూరు.

రిజిస్ట్రేషన్

(టేడ్‌మార్కులు—పేర్లు—పేటెంట్లు—డిజైనులు— కాపీలు— పాటలు పేటెంటింటిమేషన్ రిజిస్ట్రేషన్ కై ఆల్‌ఇండియా గవర్నమెంటు రిజిస్ట్రేషన్ పొందుటకు మాలో సంప్రదించండి. వివరములు ఉచితముగా తెలిపెదము.
R. Swamy, Teynampet, Madras—18. ఫోన్: 443629.

రు. 500 నుండి రు. 12000వరకు ఋణము పొందండి

వ్యంతపోమిపైన వివాహము, వ్యాపారము, ఇండ్లకు, కార్లు, స్కూటర్లు వగైరాలకు 60 వాయిదాలలో సులభంగా చెల్లించవచ్చును. ఇంగ్లీషు లేక హిందీలో ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.
KUBER FINANCE (P) LTD., SEETDA (K.26) AMRITSAR.

తెల్లమచ్చలు

ఇదికూడా తెల్లమచ్చలను పోగొట్టుటలో ఇతర మందులకు సమానమేనని మీరు నిస్సందేహంగా తేలితే వెంటనే మాకు చాంపిల్‌నకై వ్రాయండి. లాభం పొందినతర్వాతనే డబ్బు పంపండి. నమ్మకంలేనివారికి ఫార్ములా మాత్రమే పంపెదము. ఉచితంగా ఇస్తామనే ఆకర్షణీయమైన కరపత్రం మాని వేయబడుతుంది.
Western India Co. (V.N.) P. O. Katri Sarai (Gaya)

వెంటనే రు. 10 వంతున చెల్లించి ట్రాన్‌సిస్టర్ పొందండి!

'సౌండ్' 3 బ్యాండ్ ఆల్‌వర్ల్డ్ ట్రాన్‌సిస్టర్ అద్భుతమైనది. ప్రపంచ ఖ్యాతి గాంచిన, పూర్తి ఆకర్షణగల కొత్త మోడల్. ధర రు. 165/— అసలు రు. 175/— మాత్రమే. ప్రతి గ్రామానికి పట్టణానికి ఏజెంట్లు కావలెను. ఏజెంట్ ప్రాయండి.
ALL WORLD AGENCY (T) Raisinapura, Delhi—6.

హోమియోపతి
ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. ఇంటర్వ్యూ చేయుటకుగాను ప్రభుత్వమువారి 'B' సర్టిఫికేట్‌ను పంపించిన పంపిస్తుంటాము. ఇది ఉద్యోగమైనది. వివరములకు ప్రాస్పెక్టస్ కొఱకు ఈ క్రింద చిరునామాకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, స్ప్రింగ్‌టౌన్, మద్రాసు-1.

వాయిదాలచెల్లింపుపైట్రాన్సిస్టర్

ప్రపంచ ప్రఖ్యాత "సెనల్ — 70" 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ వెలకు రు. 5/— వంతున చెల్లించేపద్ధతిపై పొందండి. ప్రతి గ్రామానికిపట్టణానికివంపగలము. వివరములకు:
PANASONIC INDIA (5) P. B. 1137 Delhi-6

చంద్రుని కక్ష్యలో అపోలో పరిభ్రమణ

(1 వ పేజీ తరువాయి)

తొలగి పోతుంది.

అమెరికా లోదనీలోకి నంపిన వ్యోమ నౌక చంద్రుని కక్ష్యలో గతరాత్రి నుంచి పరిభ్రమిస్తున్నది.

"నేం చంద్రుని కక్ష్యలోకి ప్రవేశిస్తాం అని మీరు ప్రపంచానికి చెప్పవచ్చు" అని వారు భూమికి రేడియో ప్రసారాలద్వారా తెలియజేశారు. అరగంటసేపు వారికీ భూమికీ రేడియో తరంగ సంబంధం తెగిపోయింది. వారా సమయంలో 'చంద్రుని' అవతలితట్టున వున్నారన్నమాట.

అనుకున్నట్లే యాంత్రాలన్నీ పనిచేశాయి. అంచనాకు ఇంచుమించు దగ్గరగానే వారి 'నౌక' చంద్రకక్ష్యలోకి చంద్రునికి 340 కి. మీ. నుంచి 120 కి. మీ. దగ్గరగా యీ లోదనీనాక తిరుగుతున్నది.

'చంద్రమండలం మారు బాడిద, గోధుమ వర్ణాల మిశ్రమవర్ణంలో కనబడుతున్నది' అని అన్నారు. "నేం చంద్రమండలంపై నున్న అనేక అగ్నిపర్వతాలను చూస్తున్నాము. అందులో ఒకటి పైన పల్లగాను, చుట్టూరా తెల్లగాను—దీనం మధ్యలో పల్లగాను, చుట్టూరా అంచు తెల్లగాను వున్నది" అన్నారు.

యూజీన్ సెర్నాన్ చంద్రమండలాన్ని చూస్తూ, అనంతతేకాన్ని పట్టలేక "లూనా అపోలో—కక్ష్యను కనుగొన్న వారికి నా నమస్కారములు. నేను వారిని అమిత గౌరవంగా ప్రేమిస్తున్నాను. ఈ దృశ్యం అద్భుతం" అన్నాడు.

చంద్రమండల మధ్యరేఖ నుంచి ఎడంగా వీరు 5 ప్రాంతాలను మున్ముందు చంద్రునిపై దిగడానికి అనువుగాగల వనుకున్న వాటిని గుర్తించి పెట్టారు. అదే వారి ప్రధాన కర్తవ్యం. ఇప్పుడు అనుకున్న సమయంకన్నా 11 నిముషాలు ఆలస్యంగా అపోలో భూమికి చేరగలదేమోనని అంచనాలు వేస్తున్నారు.

చంద్రుని కక్ష్యలో ప్రవేశించడానికి ముందు అపోలో—10, 6 నిముషాలసేపు ఆ గ్రహం అవతలితట్టున వున్నది. చంద్రమండలంలోని ఒక పార్శ్వం మాత్రమే భూమికి ఎప్పుడూ గోచరిస్తూ వుంటుంది. ఈ ప్రాంతంలోనే చంద్రమండల సందర్శనపై ప్రయాణిస్తూ వ్యోమగాములు "లూనా ట్రాన్క్విలిటీ సముద్ర" ప్రాంతంలో ప్రధాన వైజ్ఞాన అవతరణ స్థలాన్ని ఆస్థేషించుతారు. వారు యీ కార్యక్రమాన్ని నేడు నిర్వహిస్తారు. నిన్నరాత్రి వారు భూమిపైకి ఎక్కువగా సాంకేతికమైన సమాచారాలనే అందించారు. చంద్రమండల సందర్శనలో వారు ఆ గ్రహానికి 16 కిలోమీటర్ల దగ్గరగాపోయి ఉపరితలాన్ని పరిశీలిస్తారు. చంద్రుని కక్ష్యలో ప్రవేశించేటందుకు ప్రేలిన రాకెట్లలకనుక ఎక్కువసేపు దూసుకు అవుతే యీ వ్యోమనౌక నేరుగా చంద్రునిపై పడిపోయే ప్రమాదం వుంది. కాని ఆ గండం గడిచింది.

—:o:—

నందిగామవద్ద రోడ్డు

విజయవాడ, మే 21 : విజయవాడ—హైదరాబాద్ రోడ్డులో చేవటకొండ, నందిగామ మధ్య గల గండిని భాగుచేశారు. బస్సులు, కార్లు వెడుతున్నాయి.

కోస్తా జిల్లాల్లో తుఫానువల్ల నష్టం: ముఖ్యమంత్రి వివరణ

(1 వ పేజీ తరువాయి)

చెప్పారు.

ముఖ్యమంత్రి ఇలా చెప్పారు:—

"ఇటీవల రాష్ట్రంలో కోస్తా జిల్లాలలో మే 16 నుంచి 18 వరకు సంభవించిన తుఫాను వల్ల తీవ్ర తుఫాను వల్ల కలిగిన అపార నష్టం గురించి ఆంధ్ర ప్రజలకు ఇదివరకే తెలుసు. ఇటువంటివి స్వాతంత్ర్యానంతర నాలుగైదు దశాబ్దాలలో ఎన్నడూ లేదని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలు తీవ్ర నష్టానికి గురి అయినవి. పంటలు బాగా దెబ్బతిన్నవి. రవాణా సౌకర్యాలు తీవ్రమైన అంతరాయం కలిగినది. అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ అతివృష్టి వల్ల మరణించిన వారి కుటుంబాలకు, పంటలు, ఆస్తులను, పోగొట్టుకున్న వారికి నా హృదయపూర్వక సానుభూతి అందజేస్తున్నాను.

"ఇటీవలి వైపు ప్రాంతాలన్నింటిని నేనూ నా విమానము నుండి నిన్న నేను చూశాను. నేను చూచిన దృశ్యాలు నా హృదయాన్ని తీవ్రంగా కదిలించివేశాయి. ఇంతటి అసాధారణ జల ప్రళయాన్ని నా 60 ఏండ్ల జీవితంలో ఎప్పుడూ చూడలేదు. అతివృష్టికి గురిఅయిన ప్రాంతాలన్నింటికీ సత్వరమే సహాయం చేయడానికి ప్రభుత్వం ఏ మాత్రం జాప్యంచేయకుండా కార్యరంగంలోకి ప్రవేశించింది. ప్రధాన మంత్రి, ఉప ప్రధాన మంత్రి రాష్ట్రానికి సహాయం చేస్తామని తెలియ జేశారు.

"అనేక మంది ప్రయాణికులు వున్న సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఉప్పుగుండూరు వద్ద, విజయవాడ ప్యాసింజరు అమ్మనబ్రోలు వద్ద ఆగి పోవలసి వచ్చింది. నిలిచి పోయిన ప్రయాణికులకు తిండి పొట్లాలు సమయంలో నుండి క్రిందికి వేయబడినవి. ఈ బండ్లలోని ప్రయాణికులను ఒంగోలు చేర్చారు. వారికి అక్కడ తగిన సౌకర్యాలు స్థానిక రెవెన్యూ సిబ్బంది ఏర్పాటు చేశారు. అలాగే ఖమ్మం జిల్లాలో తొండల గోపవరం వద్ద 800 మంది ప్రయాణికులకు భోజనం అంద జేయబడింది. సత్వర సహాయ చర్యలు చేయడానికి ఖమ్మం కలెక్టరు కృషి చేశారు.

నిలిచిపోయిన ప్రయాణికులను మధిరకు తీసుకు రావడానికి ఏర్పాట్లు జరిగాయి.

గుంటూరు జిల్లాలో పందకు పైగా పెద్ద, చిన్న నీటి వనరులు దెబ్బతిన్నాయి. గుంటూరు కాలువకు అనేక చోట్ల గండ్లు పడినాయి.

చెనుమాక వద్ద వరదరావుపేట, గుంతకల్లు, రైల్వే విభాగములను పెదకూరపాడు సీతవల్లి మధ్యను గండ్లు పడ్డాయి. గుంటూరు మాదర విభాగంలో రెడ్డిగూడెంవద్ద రైలువంతెన బాగా దెబ్బ తిన్నది. రైల్వే పెరిపోను సౌకర్యాలు పూర్తిగా దెబ్బతిన్నవి.

కృష్ణా జిల్లాలో బందరు కాలువలో 60 గజాల వరకు గండ్లు పడినాయి. అలాగే ఏలూరు కాలువకు గండ్లు పడ్డాయి. కృష్ణా జిల్లాలో పెద్ద చెరువైన బ్రహ్మయ్య లింగం చెరువుకు నందిగామ, జగ్గయ్యపేట, నూజివీడు తాలూకాలలోని అనేక చెరువులకు గండ్లు పడ్డాయి. ఖమ్మం జిల్లాలో తొండల గోపవరం, ఎర్రుపాలెం, సుధ్యరైల్వేలైను పూర్తిగా కొట్టుకుపోయింది. వైరాలో ఒకవంతెన పూర్తిగా కూలిపోయింది. గుంటూరు పట్టణ పల్లపు ప్రాంతాలలోవున్న వెయ్యి కుటుంబాలు సమాసంలో ఉన్న సురక్షిత ప్రాంతాలకు తరలించబడారు. వారికి భోజనాది సౌకర్యాలు ఏర్పాటు చేయబడినవి.

బాపట్ల, ఒంగోలు, రేపల్లె, తెనాలి, నరసరావుపేట, తాలూకాలలో అనేక గ్రామాలకు బయట ప్రపంచంలో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి.

నిజయవాడలో పల్లపు ప్రాంతాలు అన్నీ పూర్తిగా జలమయమై పోయినవి. 20 వేల మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డారు. వారికి సహాయ చర్యలు అందజేయబడినవి.

గుంటూరు జిల్లాలో ఒకటిన్నర లక్షల ఎకరాలలో ఉన్న రెండవ పంటపూర్తిగా పాడయిపోయింది. పంటలకు, ఇళ్లకు కలిగిన నష్టం 15 కోట్ల రూపాయలు గుంటూరు జిల్లాలోనే అని అంచనా వేశారు.

కృష్ణా జిల్లాలో రెండు లక్షల 70 వేల ఎకరాలలో దాళ్వా పంట, 9 వేల ఎకరాలలో వత్తి, 27 వేల ఎకరాలలో చెరకుకు తీవ్ర నష్టం కలిగింది.

నష్టం అంచనా ఇంకారాలేదు. తీవ్రవరదల తాలూకాలోను, కొల్లేరు ప్రాంతంలోనూ, దాళ్వా పంటకు, తాడేపల్లిగూడెం ఏలూరు తాలూకాలలో దాళ్వా పంట దెబ్బతిన్నది.

పశ్చిమ గోదావరిలో 5 వేల ఎకరాలలో పంట పూర్తిగాను, 30 వేల ఎకరాలలో కొంత దెబ్బ తిన్నదని అంచనా వేశారు.

ఈ జిల్లాలలో మొత్తం 4 లేక, 5 కోట్ల రూపాయల నష్టం అని అంచనా.

జననష్టం బాగా జరిగిందని తెలుస్తోంది.

ఒక్క గుంటూరు జిల్లాలోనే 240మంది మరణించారని తెలియ వచ్చింది.

పెదగంజాం సీతారు సీతాయిపాలెంలో ఏనాది వారు 185 మంది మరణించారు అన్న విషయం హృదయ విదారకమైనది.

కృష్ణా జిల్లాలో 30 మంది వరకు మరణించారని తెలుస్తోంది. బయట ప్రపంచంతో సంబంధం లేకుండా విజయవాడ పట్టణం నాలుగైదు రోజులు ఒక ద్వీపంలాగా వుండిపోయింది.

మే 16 రాత్రి విజయవాడలో ఒక ఇల్లు కూలి 11 మంది మరణించారు. ఇలనష్టం కూడా విస్తరించి వుంది.

నీళ్లలో తేలుతూ అనేక జంతువుల కళేబరాలు కనిపించాయి. కలిగిన నష్టం, వరద బాధిత ప్రాంతాలలో సత్వర చర్యలు తీసుకోవడానికి తమ అధికారులను, సిబ్బందిని వెంటనే పంపించారు.

కృష్ణా జిల్లాలో పల్లపు ప్రాంతాలలో వున్న 20 వేల మంది జనాన్ని 30 శిబిరాలకు తరలించారు. భోజనం అందజేశారు. పశువులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

పశ్చిగోదావరి, ఖమ్మం జిల్లాలను మీ పోల్స్ ఇన్‌స్పెక్టర్లు, పోల్ అసిస్టెంట్లు, పనివారు వాడుకు వెళ్ళడానికి ఏర్పాట్లు జరిగాయి.

కరంటు, మోటారులైన అంటు వ్యాధులు రాకుండా సత్వర చర్యలు తీసుకోవడానికి హైదరాబాద్, తిరుపతి నుండి వైద్య బృందాలు మారా వెళాయి.

గుంటూరు జిల్లాలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

గుంటూరు వైద్య కళాశాలలోని అనుభవజ్ఞులతో వైద్యులు వైద్య సహాయం అందచేస్తారు. కృష్ణా జిల్లా కలెక్టరు ఒక సహాయ సంఘాన్ని వెంటనే ఏర్పరచారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు స్థానిక శాసన సభ్యులు శాసన మండలి సభ్యులనేగాక మరెన్ని ఇంచుమించు వుదారులైన సమారు ఇంచుమించు వుద్యారు. స్థానిక విద్యుత్ సరఫరా సంఘం వ్యాపారస్తులు 150 బస్తాల విద్యుత్తును వరద బాధితులకు అంద జేస్తామని హామీ ఇచ్చారు.

బుదవేరులో వరద రావడం వల్ల రాయపాడు, గూడవల్లి, కలిదిని మొదలైన ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డారు. వారికి సత్వర సహాయం అందజేయబడింది. ఇది లేఖాపూర్వక సమీక్ష. పూర్తి నివేదికలు అందితేగాని మొత్తం నష్టం తెలిస్తేగాని వాని తీవ్రత మనకు తెలియదు. గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలకు కనీ వినీ ఎరుగని తుఫానువల్ల అపారమైన నష్టం వాటిల్లింది.

ఖమ్మం జిల్లాలో కూడా కొంత వరకు తుఫాను తాకిడి బాగా తగిలింది.

ప్రభుత్వం తీసుకోవలసిన సహాయ చర్యలన్నీ తీసుకుంటుంది. ఉదారంగా సహాయం అందజేయమని కలెక్టరుకు ఆదేశాలు అంద జేశాము.

సముద్రంలో గాలింపుకై నౌకా దళానికి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 22 : ఆంధ్రలో దెబ్బతిని పరిశీలించడానికి గుంటూరు జిల్లా, దగ్గ ప్రదేశానికి ఉండే సమస్యలలో కొట్టుకొని పోయినవారిని సముద్రంలో ఉండే నౌకలు కనుగొనగలవని ఆశ. ఇప్పటికే ఇలా నౌకలు, పడవలు వెళ్ళడానికి ఏర్పాట్లు జరిగాయి.

కరంటు, మోటారులైన అంటు వ్యాధులు రాకుండా సత్వర చర్యలు తీసుకోవడానికి హైదరాబాద్, తిరుపతి నుండి వైద్య బృందాలు మారా వెళాయి.

గుంటూరు జిల్లాలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

గుంటూరు వైద్య కళాశాలలోని అనుభవజ్ఞులతో వైద్యులు వైద్య సహాయం అందచేస్తారు. కృష్ణా జిల్లా కలెక్టరు ఒక సహాయ సంఘాన్ని వెంటనే ఏర్పరచారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు స్థానిక శాసన సభ్యులు శాసన మండలి సభ్యులనేగాక మరెన్ని ఇంచుమించు వుదారులైన సమారు ఇంచుమించు వుద్యారు. స్థానిక విద్యుత్ సరఫరా సంఘం వ్యాపారస్తులు 150 బస్తాల విద్యుత్తును వరద బాధితులకు అంద జేస్తామని హామీ ఇచ్చారు.

బుదవేరులో వరద రావడం వల్ల రాయపాడు, గూడవల్లి, కలిదిని మొదలైన ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డారు. వారికి సత్వర సహాయం అందజేయబడింది. ఇది లేఖాపూర్వక సమీక్ష. పూర్తి నివేదికలు అందితేగాని మొత్తం నష్టం తెలిస్తేగాని వాని తీవ్రత మనకు తెలియదు. గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలకు కనీ వినీ ఎరుగని తుఫానువల్ల అపారమైన నష్టం వాటిల్లింది.

ఖమ్మం జిల్లాలో కూడా కొంత వరకు తుఫాను తాకిడి బాగా తగిలింది.

ప్రభుత్వం తీసుకోవలసిన సహాయ చర్యలన్నీ తీసుకుంటుంది. ఉదారంగా సహాయం అందజేయమని కలెక్టరుకు ఆదేశాలు అంద జేశాము.

విజయవాడలో సహాయ కార్యక్రమాలకు రు. 2 లక్షలు

పురపాలకసంఘంమంజూరు: ప్రభుత్వాన్ని రు. 10 లక్షలు కోరాలని ఏకగ్రీవతీర్మానం

విజయవాడ, మే 22 : విజయవాడ పట్టణంలో తుఫాను పీడిత ప్రాంతాల సహాయ కార్యక్రమాలకు మునిసిపల్ నిధులనుంచి 2 లక్షల రూపాయలను కేటాయించుటకూ, నేడు పురపాలక సంఘం అత్యవసర సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. రాష్ట్రప్రభుత్వాన్ని 10 లక్షల రూపాయల మేరకు సహాయం అర్థించాలనికూడా తీర్మానం పేర్కొన్నది.

శేటూరులోని 2 లక్షలు రూపాయలే గాక అదనంగా అయ్యే కొద్దిపాటి వ్యయం చేయడానికి చెయిర్మెన్‌కు అధికారం ఇవ్వబడినది. చెయిర్మెన్ శ్రీ గిద్దే పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన నేటి సమావేశంలో పురపాలక సంఘంవారు డా. జాకీర్‌హుస్సయిన్ స్మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు. నగరంలో గాలివాన తాకిడికి దుర్మరణం పొందిన పదముగ్గురి పట్టణవాసులకుసంతాప తీర్మానాన్ని సభవారు ఆమోదించారు. తుఫాన్ బాధితులకు సానుభూతి ప్రకటిస్తూ, సంతాప తీర్మానం చేశారు.

అన్ని తీర్మానాలను శ్రీ సిరిపురపుకోట్యేశ్వరరావు ప్రతిపాదించగా శ్రీ జనమ అప్పన్న స్వామి బలపరిచారు. అంతకుపూర్వం తుఫాన్ తాకిన నాలుగు రోజులలో నగరంలో పురపాలక సంఘం నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, తుఫాన్ భీభత్సమును కార్యదర్శి శ్రీ ప్రేమచంద్ తమ నివేదికలో వివరించారు. తుఫాన్ భీభత్సానికి గురియైన ప్రాంతాల్లో అపారిశుద్ధ్యాన్ని గురించి రక్షణ శిబిరాలలో జరుగుతున్న కార్యక్రమాలలోని అవకతవకలు గురించి పలువురు సభ్యులు తమ అసంతృప్తిని తీవ్రంగా వ్యక్తం చేశారు. శ్రీ బండ్రాల శంకర్ (సమితి) శ్రీమతి సుబ్బారావు (కాంగ్రెస్), శ్రీ చలసాని వెంకటరత్నం ప్రభృతులు శిబిరాలలో పందులు చాలినన్ని లేవని వివరించారు. అధికారులు పర్యటించేటప్పుడు వారు కౌన్సిలర్లకు కూడా తెలియజేయడం భావ్యమని పలువురు ప్రతిపక్ష సభ్యులు కోరారు. కార్యదర్శి వివరిస్తూ సభ్యులు ప్రశ్నలు వేయడం యత్నించి నప్పుడు చెయిర్మెన్ ప్రశ్నోత్తరాల సమయం కాదు' అన్నారు.

నగరంలో అపారిశుద్ధ్యం తొలగింపుకుగాను ఒక వెయ్ రోజులపాటు అదనపు సిబ్బంది నియమించబడినట్లు చెయిర్మెన్ ప్రకటించారు.

ఈ అత్యవసర సమావేశానికి శాసన సభ్యులు శ్రీయుతులు మరుపిళ్ళ పట్టాభి, ఎమ్.ఎస్. సుబ్రహ్మణ్యరావు, అప్పిరెడ్డి జోసెఫ్ (ఎం.ఎల్.సి.)లు హాజరైనారు.

ప్రారంభంలో తుఫాను భీభత్సానికి గురి అయిన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాల నిర్వహణలో లేవని శ్రీయుతులు పి. కృష్ణమూర్తి, ఎల్లారావు మొదలైనవారు విమర్శించారు. కౌన్సిల్ సమావేశంలో పెద్దలు లేకపోవడంపై సభలో కొంత గందరగోళం జరిగింది.

సభ్యులు దాప్పిడి సభ అంటిపి నిలిచిపోయే ఏర్పాట్లు, చేయాలని శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు (సమితి) సూచించారు.

చివరి దాకా సమావేశాన్ని ప్రేక్షకులు వీక్షించారు.

రాజరాజేశ్వరిపేటలో పందలాది పాకలకు దెబ్బ

విజయవాడ, మే 22 : బుధవారం సాయంత్రం తుఫాను తాకిడికి సరిధ్వ విజయవాడలోని 16వ వార్డుకు చెందిన రాజరాజేశ్వరిపేట నెహ్రూ నగర్ మున్సిపల్ పల్లపు ప్రాంతాలలో 225 పాకల వరకు మునిగిపోయి సుమారు వేయ్ మందికాకు నిరాశ్రయులైనట్లు తెలుస్తున్నది. తుఫాన్ పోయి 24 గంటలైనా ఇక్కడి నీరు తీయకపోవడం ప్రజల కడగండ్లు తీరలేదు.

విజయవాడలో చౌకబియ్యం డిపోలు

(1 వ పేజీ తరువాయి)

ఈ దెబ్బతిన్న ధాన్యానికి తగిన ధర నిర్ణయించాలని శ్రీ రాజు సూచించారు.

తుఫాను మూలంగా ఈ సంవత్సరం మొదటి పంట నాట్లు కార్యక్రమం ఆలస్యం కావచ్చునన్నారు. ప్రస్తుతం అత్యంత ప్రాముఖ్యమైన సమస్య విత్తనాలను రైతులకు సరఫరా చేయటమేనన్నారు. అందుకు తగినంతగా విత్తనాలు సేకరించటం అవసరమని అందుకు 'నేషనల్ సీడ్స్ కార్పొరేషన్' వారితో సంప్రదింపులు సాగుతున్నాయన్నారు. విత్తనాల కొనుక్కోవటానికి రైతులకు తక్కువ అప్పులు మంజూరు చేయగలమని శ్రీ రాజు ప్రకటించారు.

కృష్ణాజిల్లాలో 2.7 లక్షల ఎకరాలలో ఉత్పత్తి అయిన 2 లక్షల టన్నుల ధాన్యం దెబ్బతిన్నదని జిల్లా కలెక్టర్ శ్రీ పి.ఎస్. శాస్త్రి మంత్రి రాజుకు తెలియజేశారు.

నైరా—ముస్సోరు సమీప మధ్యలో గల 20 గ్రామాలు నీటిలో మిక్కుకుపోయాయని ఆ గ్రామస్థుల విషయం ఏమీ తెలియటం లేదని శ్రీ బుచ్చిరామశేషయ్య ప్రకటించారు.

విజయవాడలో శ్రీ వి. బి. రాజు

విజయవాడ, మే 22 : గుంటూరు, కృష్ణా జిల్లాలు గోదావరి జిల్లాలలో తుఫాను నష్టం పరిస్థితులు పరిశీలించడానికి, సహాయ కార్యక్రమాలు నిర్వహించడానికిగాను రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి. రాజు హైదరాబాద్‌నుంచి నేటి సాయంకాలానికి ఇక్కడికి చేరారు.

అంతకుముందుగానే హైదరాబాద్‌నుంచి ఇక్కడికి వచ్చిన ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాసాని వెంకటరత్నం రెవిన్యూమంత్రిని కలుసుకుని సమాలోచనలు చేశారు. జిల్లా కలెక్టరు శ్రీ పి.ఎస్. శాస్త్రి పాలిసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావుకూడా రెవిన్యూ మంత్రిని కలుసుకుని, కృష్ణాజిల్లా పరిస్థితులను వివరించారు.

తుఫాను అనంతరం పారిశుద్ధ్యం ప్రజారోగ్యం భద్రతకు హామీ శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా వేలాదిగా మరణించిన పశువులను తరలించే విషయంలో జాగ్రత్తపడాలని జిల్లా అధికారులను రెవిన్యూమంత్రి హెచ్చరించారు.

శుక్రవారం ఉదయాన గుంటూరుజిల్లా పర్యటనకు రెవిన్యూమంత్రి వెడుతున్నారు. రాత్రికి విజయవాడ తిరిగి వస్తారు.

శ్రీ రాజు విజయవాడలోని సహాయ కేంద్రాలను సందర్శించారు. తుఫాను బాధితులతో సహాయ సంభాషణలతో సమావేశాలు జరిపారు.

రంగూన్, మే 22— బర్మాలోని మధ్య ఉత్తర ప్రాంతాలలో విరిగిపడ్డ వరదలు తీవ్రమైనవి. ఈ ఎండలు, గాడ్పులు తుఫాను తాకిడి సరిధ్వ ఇప్పటివరకు 116 మంది దాకా మరణించినట్లు అధికార పత్రిక 'వాన్‌గార్డ్' పేర్కొన్నది.

సర్వాపురం తాలూకాలో రు. మూడు కోట్లు నష్టం

తుఫాను బీభత్సం దుర్గాలయానికి నష్టం

శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ప్రకటన

సర్వాపురం, మే 22 : తుఫాను బీభత్సం వల్ల శ్రీ దుర్గాపరమేశ్వరస్వామివారి దేవస్థానానికి అపారమైన నష్టం సంభవించిందని దేవస్థాన ట్రస్టీ శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మూడుదినాలు కొండ పిరిగి కడినందున రాళ్ళు, మట్టిలో ఘాట్‌రోడ్డు బంద్ అయిందని, పిట్టగోడ కొంతభాగం పడిపోయిందని, భక్తులు ప్రక్కన దేవాలయ సిబ్బంది వుండేవారు పైకుండి నట్టే నీటిప్రవాహంవల్ల పడిపోయాయని, అందువల్ల సిబ్బంది భక్తులే, శ్రీ నరసింహస్వామివారిలో బందుకుంటున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అలయంపైన లైట్లు, వైరింగ్, రోడ్డు మీద లైట్లు వైరింగ్ అంతా పాడైపోయిందని, నీటిపైపులు బాగుచేయించటానికి సుమారు 50 వేల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడిందన్నారు.

ఇంతనష్టం జరిగినా, శ్రీ మల్లేశ్వర స్వామి వారికి, శ్రీ దుర్గాఅమ్మవారికి నిత్యాభిషేకాలు, పూజాదులు జరుగుతూనే వున్నాయన్నారు. ఘాట్‌రోడ్డుమీద అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు తిరిగి కటింపేవరకు ఆ రోడ్డున రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

తుఫాను బాధితుల సహాయం

సంస్థల, ప్రముఖుల విరాళాలు

విజయవాడ, మే 22 : తుఫాను బాధితుల సహాయానికి విన్న సాయంత్రం ఇక్కడ ఏర్పాటైన సహాయ కమిటీ సమావేశంలో మొత్తం సుమారు రు. 6500 విరాళాలు వాగ్దానం చేయబడ్డాయి. అనేక సంస్థల ప్రతినిధులు ఆ యా సంస్థల సభ్యులతో సంప్రదించి తమ విరాళాన్ని ప్రకటించగలమని వాగ్దానం చేశారు.

నిన్న వాగ్దానం చేసిన విరాళాల వివరాలు : శ్రీయుతులు జి. ఎస్. రాజు, ఎ. వెంకయ్య చెరి ఒక రు. 1116 లు, శ్రీ జి. కామరాజు రు. 1000 లు, లయన్స్ క్లబ్ రు. 1000 లు, శ్రీ మాగంటి సూర్యనారాయణ రు. 558 లు, లారీ ఓనర్సు అసోసియేషన్, శ్రీ ఇ. బి. వి. రామయ్య చెరి ఒక రు. 500 లు, వైశ్యసంఘం, లోటరీక్లబ్ వారు చెరి ఒక రు. 200 లు.

చీరాల ప్రాంతంలో తుఫాను బీభత్సం

సత్వరసహాయానికి ప్రగడ కోటయ్య విజ్ఞప్తి

చీరాల, మే 22 : గుంటూరు, నెల్లూరు జిల్లాలు వెళ్ళడానికి, కార్మికులు, తుఫాను ప్రభావం ఒంగోలు జిల్లా చీరాల తాలూకాలోని మిగిలిన ప్రాంతాలలో మొత్తంమీద 5,6 అడుగుల వరకూ నీరు నిలవడంవల్ల ఇక్కడి ప్రజలు పడవలపై వెళ్ళి అందినంత వరకు వరి కుప్పలు పెరక ప్రదేశాలకి పడవల చేరవేస్తున్నారు. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేసిన రైతాంగ పరిస్థితి ఈ తాలూకాలో చాలా హృదయవిదారకంగా ఉంది. ఇంతటి ఆర్థిక విపత్తునుంచి రైతు ఎప్పటికి బైట పడగలడో అనిపించింది. ఇక సముద్రతీర ప్రాంతాలయిన తూర్పు తాళ్ళు, కేసుదీవి, కంజరదీవి, కుమ్మరపుర్లు పాలెం ప్రాంతాల మరీ అధ్వాన్నంగా కన్పడింది. సూటికి 3 వంతులు సామాన్య జీవన ప్రజలు, పెనకబడినవారు, మత్స్య పారిశ్రామికులు, వారి పూడి గుడిసెలు పూర్తిగా నీటమునిగి నిరాశ్రయులయ్యారు. జి.ఓ పాధి లేకుండా పోయింది. పట్టణానికి వచ్చి కూలి పనులు చేసికుందామంటే రవాణారాలు గండ్లు పడి రాకపోకలు లేకుండాపోయాయి. ఎక్కువ పలపాయం ఇస్తే కొబ్బరి చెట్లు అధిక భాగం తుఫాను గాలివల్ల విరిగిపోయాయి. కొన్ని మొక్కలు విరిగి ఎందుకూ పనికిరాకుండా పోయాయి. చేలలో నీరు మురుగుకాల్వలు గుండా వెళ్ళటకు మార్గ కాల్వలన్నీ నాటు గుర్రపు దెక్కలు, పూడిపోయి కొన్ని సంవత్సరాలనుండి మరమ్మత్తులు లేకుండా ఉన్నాయి. తాలూకా రైతాంగమంతా దయనీయ పరిస్థితిలో ఉన్నారు.

సముద్రతీర ప్రాంతాల గ్రామాలన్నీ నల్ల యున్న సమారు రు. 1 లక్ష జిల్లాల ఉప్పు రాసులు జలప్రళయంలో పరిశ కలసి పోయాయి. సర్వాపంట కోసం పోసిన సుమారు 1500 ఎకరాల ఆకుమళ్ళు సర్వనాశనమయాయి. సరళ పిత్తనాలు, ఎరువుల పెట్టుబడి పెట్ట

నిజాంపట్నానికి ఉప్పెన దెబ్బ

హైదరాబాద్, మే 22 : గుంటూరు జిల్లా కొస్తా గ్రామమైన నిజాంపట్నంకు పులి మీద పుట్రలాగా, నెమ్మదిగా తుఫాన్ కిక్కుకు లోనై, నష్ట ఉప్పెన ప్రమాదానికి గురియైందని ఇవాళ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అందిన సమాచారాన్ని బట్టి తెలిసింది.

నిజాంపట్నం బజార్ 5 వేలు.

తుఫాన్‌వల్ల ఇదివరకే పైరైన అరటి మొదలైన తోటలు ఉప్పెనలో సమూలంగా నాశనమై పోయాయి. అనేక చెట్లు కూకటి వ్రేళ్లతో కూలిపోయాయి.

అయితే ప్రాణనష్టం ఏమీ జరిగినట్లు లేదని ప్రాథమిక సమాచారాన్నిబట్టి తెలిసింది. జలమయమైన గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేస్తున్నారు.

ఉప్పెనకు ముందు సముద్రంమీద చేపల వేటకు వెళ్లిన 25 మంది జాలర్ల జాడ తెలియలేదు.

నందిగామ తాలూకాలో 11 మంది మృతి

గనిఅత్కూరు వంతెన గంగపాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

కంచికచర్ల, మే 22 : నందిగామ తాలూకాలో తుఫానువల్ల మరణించినవారి సంఖ్య ఇప్పుడు 11కు పెరిగింది. కేసరిలో కొట్టుకు పోయినవారు 7 పున్నవరంలో 2 నందిగామలో 1 మరణించారు. గండేపల్లిలో ఒకరైతు చనిపోయారు.

గనిఅత్కూరులో వాగుమీద కట్టిన బ్రిడ్జి కొట్టుకుపోయింది. కేసరిలో 13 మంది కొట్టుకుపోయారు. అందులో 6గురు తప్పించుకొని సురక్షిత ప్రాంతానికి చేరుకున్నారు. మిగతా 7 గురు మరణించారు. అందులో 6 గురి శవాలు బయటపడ్డాయి. ఒక 4 సంవత్సరాల పిల్లవాడి శవం బయటపడలేదు. మరణించినవారి పేర్లు శ్రీమతి అట్లూరి పానుమాయమ్మ 40 సంవత్సరాలు, వానిరెడ్డి దుర్గాంబ 48, వానిరెడ్డి భారతి 18 పూనుకొల్లు తులమ్మ 50, పూనుకొల్లు ప్రమావాంబ 25 బి. శిరాజుబాబు 10 మర్రుల్ పాషా 4

నందిగామ, జగ్గయ్యపేట తాలూకాలలో 10 వేల ఇళ్లకు పైగా కూలిపోయాయని నందిగామ సర్పంచులు, పేరాలి గ్రామాలు మునిగిపోయాయి అని ఈ రోజు ఉదయం రెవిన్యూ బోర్డు మొదటి సభ్యులు శ్రీ గురుస్వామికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు జగ్గయ్యపేట ఎం.ఎల్.ఎ. శ్రీ రేపాల బుచ్చిరామ శేషయ్య శ్రేష్ఠి కంచికచర్లలో కలుసుకొని తెలియచేశారు. కొన్ని పొగాకు బారన్లు పోయాయని, ఇళ్ళు, బ్యారన్లు, పశువులు నష్టంవల్ల దాదాపు 1 కోటి రూపాయలు నష్టం అయి వుంటుందని ఆయన తన వినతిలో పేర్కొన్నారు.

వెంటనే మైనరు ఇరిగేషన్ పనులు జేసిట్టాలని చెరువులు రోడ్లు మరమ్మత్తు చేయాలని వెంటనే బియ్యం సరఫరా చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఈరోజు ఉదయం జిల్లాకలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి, సబ్‌కలెక్టరు శ్రీ వాగర్థం, డి.ఎం.ఓ. డా. అర్జునరావు, మున్సిపల్ చైర్మన్ డా. గడ్డె పూర్ణచంద్రరావు, కార్యదర్శి శ్రీ ప్రేమ్‌చంద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసరు గార్లను వెంటబెట్టుకొని రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ గురుస్వామి పట్టణంలో జలమయమయిన ప్రాంతాలను పరోక్ష కార్యక్రమ కేంద్రాలను సందర్శించారు. ఒక్క అతి5సింగ్‌నగర్, పిట్టివారి ప్రాంతం, విద్యాధరపురంలో తప్ప యిప్పుడు తుఫాను చిహ్నాలు ఎక్కడా కనిపించటంలేదు. ఒకరోజు వానలు లేకపోవటంతో జలం అంతా యింకిపోయింది. చాలాభాగం నీటిని గొట్టాలతో అగ్నిమాపకదళాల సహాయంతో తోడివేశారు.

తరువాత బోర్డు సభ్యులు కేసరవాగు వెళ్లి అక్కడ ప్రవాహంలో బందరు కొట్టుకుపోయి మరణించిన వ్యక్తులకి వెళ్ళి ఆ కుటుంబీకులను ఓదార్చి తమ సంతాప సానుభూతులను వెల్లడించారు.

వైరా, కట్టేరు వాగులపొంగి పీకం కావటం వల్ల ముప్పేరుపడి ప్రవాహ హామీలుగా కాక ఎదురుగా జరిగింది. అది ఎప్పటికీ పూడిపోని లేదు.

కేసరిబ్రిడ్జి అనుకొని కొత్తూరు—శ్రీనివాసనగర్ అనే గ్రామం 8 సంవత్సరాల క్రితం నిర్మించబడింది. అక్కడ పల్లపు ప్రాంతంలో 12 గృహాలు వున్నాయి. అక్కడ పొగాకు బ్యారన్లు, 6 గొడ్డుపాకలు, 6 పూరిండ్లు కూలిపోయాయి. అక్కడ నివసిస్తున్న కాపురాలలో 13 మంది అక్కడికి సమీపాన 100 గజాలలోవున్న కేసరికాలువ బ్రిడ్జికి వెళ్లాలని ప్రయత్నించటంలో హఠాత్తుగా ముప్పేరుచుట్టేసి ప్రవాహం అందులో 7గురి ప్రాణాలను తనపట్టున పెట్టుకుంది.

తరువాతబోర్డు సభ్యులు సమీపంలో నిర్మాణం అవుతున్న బ్రిడ్జిని సందర్శించారు. అక్కడ తరలింపు లోపం కొట్టుకుపోవటంతో ఒక అంబాసిడర్ కారు సమారు వాలుగైదు ఫర్లాంగులు కొట్టుకుపోయింది. కారు అక్కడ ఆపి డ్రైవర్ నదిలోతుచూద్దామని నీళ్లలో దిగాడుట. అతనేమయిందీ యింతవరకు తెలియలేదు.

విజయవాడనుండి కేసరిబ్రిడ్జి వరకు లోపలా గొల్లపూడి దాటిన తరువాత రోడ్డు పాడుగువా తడిసిపోయిన ధాన్యం, బొగ్గు, పత్తి, మిరపలు, పెసలను ఎండబెట్టారు.

బాగా తడిసిపోయాయని, ఉపయోగానికి పనికిరాని శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠి బోర్డు సభ్యులకి తెలియజేశారు.

నందిగామ ఎం. ఎల్. ఏ. శ్రీ ఆదిమూలి మార్కండేయులు కూడా లోతుపల్లాన్ని, జిల్లా కలెక్టరును కలుసుకుని తుఫాను పరిస్థితులు తెలియజేశారు.

తరిగొప్పులలో

ఉయ్యూరు, మే 22 : గన్నవరం తాలూకాలోని తరిగొప్పులకు అనుకుని ఉన్న బుడమేరు భారీ వర్షాల మూలంగా ఉధృతంగా పెరిగి అనేక గ్రామాలలోని ప్రజలను అవస్థలకు గురి చేసింది.

దాళ్వా పైరు, వత్తి తోటలలోను గింజ మొలకెత్తి ఈ వరద మూలంగా పూర్తిగా మునిగిపోయాయి. వేంపాడు, వెల్దిపాడు, ఆరుగంటిపాడు, ఉప్పులూరు, తెన్నేరు, ఇందుపల్లి లంకపల్లి గ్రామాలలో వందలాది ప్రజలు తమ ఇండ్లను ఖాళీ చేసి మెరక ప్రాంతంలోకి చేరుకున్నారు. వేంపాడులో ఈ వరదమూలంగా సుమారు వాలుగు లక్షల విలువగల పంటలు ధ్వంసమైనాయని రైతులు చెబుతున్నారు

బంటుమిల్లిసమితిలో పంట నష్టం

విజయవాడ, మే 22 : తుఫాను మూలంగా పిల్లలో తడిసిపోయిన ధాన్యాన్ని సరఫరా చేయుటకు ఖరీదు చేయవలసిందిగా జిల్లాలోని మిల్లుల వారందరిని ఆదేశించవలసిందిగా బంటుమిల్లి పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. కె. ఎస్. ప్రకాశరావు జిల్లా కలెక్టరును ఈ రోజు ఒక విజ్ఞప్తి చేశారు.

భూమిశిస్తు రెమిషన్ ఇవ్వవలసిందని, అప్పులు సమూళ్ళు వాయిదా వేయాల్సిందని ఆయన తన విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

రైతులకు పరిత్నాలు సరఫరా చేయాలని, అప్పులు మంజూరు చేయాలని సూచించారు. దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుకు డబ్బు మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తిలో కోరారు.

బంటుమిల్లి పంచాయితీ సమితి పరిధిలో 45 యకరాల రెండవ పంట నష్టం అయిందని, అంతేకాక రిప్ పంటకు కావాల్సిన నారుమళ్లు కూడా నష్టమయాయని శ్రీ ప్రకాశరావు తన విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

మే 26 నుంచి తెలంగాణా ఆందోళన రెండవ దశ

ప్రజాసమితిఅధ్యక్షునిహోదాలో చెన్నారెడ్డి పకటన

హైదరాబాదు, మే 22 : నేడు తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షపదవిని స్వీకరించిన మాజీ కేంద్రమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి వాయిదాకల్పన మే 26 వ తేదీనుంచి ప్రత్యేక తెలంగాణా ఆందోళన "రెండవదశ" ప్రారంభ మవుతుంది.

ఈ సమితి విద్యార్థులతోపాటు, ప్రత్యేక ఆందోళనకు వాయిదాకల్పన సహిస్తోంది.

తొమ్మిది తెలంగాణా జిల్లాలోనూ ప్రజల జట్టుజట్టుగా తెలంగాణా మంత్రులు, శాసన సభ్యులు ఇళ్లవద్దనుంచి సత్యాగ్రహం, ధర్నా జరుపుతారని, సమితి అధ్యక్షపదవిని స్వీకరించిన అనంతరం డా చెన్నారెడ్డి పత్రికా విలేకరులతో గోష్ఠిలో చెప్పారు. అంచలవారీ నిరాహార దీక్షలు కూడా తిరిగి ప్రారంభమవుతాయనీ, కార్యక్రమ వివరాలు ఇరవు అవుతున్నాయనీ ఆయన వివరించారు.

తెలంగాణా ప్రాంతానికి చెందిన శాసన సభ్యులలో సుమారు పదమంది సభ్యులు, ముగ్గురు పార్లమెంటు సభ్యులు, 75 శాతం పంచాయితీలు, సుమారు 50 శాతం పంచాయితీ సమితులు ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని బలపరచినట్లు డా. చెన్నారెడ్డి తెల్పారు.

"త్వరలో మరికొంతమంది కూడా ఈ ఉద్యమంలో చేరుతారని భావిస్తున్నాం" అని ఆయన వివరించారు.

పెద్దిక కాలేదని, రాజకీయంగా లాభాలు పంపిణీ చేసే ఉద్దేశ్యంతో తెలంగాణావాదులను చెప్పుకుంటూ ఉద్యమంలోకి చొచ్చుకువచ్చినవి రాజకీయ మిత్రులు, కీలు బొమ్మలు అజ్ఞాతంగా, రహస్యంగా సమావేశమై ఈ ఎన్నిక తతంగం నిర్వహించారని శ్రీ శ్రీధరరెడ్డి వివరించారు.

డాక్టర్ [illegible]రెడ్డిని ఎన్నుకోవడానికి తమను, అన్ కి [illegible]లోని సరికొత్త సభ్యులను అప్పుడు చలేదని ఆయన అన్నారు. తాను ఆ తర్వాత ఈ ఎన్నిక సవాలు చేసి [illegible] ఏం ఏర్పాటుచేయవలసి [illegible] ఫలితం లేకపోయిందన్నారు. అంటే [illegible] మరొక సంస్థను ఏర్పాటుచేయవలసి వస్తే సభ్యులు అధిక సంఖ్యాకులు ఈ సంస్థలోనే ఉన్నారని ఆయన తెలిపారు.

తమ సంస్థ తెలంగాణా పేరుబాటుపై ఉద్యమం సాగిస్తుంది గాని, ఆంధ్ర సోదరులకు వ్యతిరేకంగా కాదు, శ్రీ శ్రీధరరెడ్డి స్పష్టం చేశారు. అమితిపరులైన రాజకీయవేత్తల [illegible]పై దుండగులు తెలంగాణావారు ఆంధ్ర సోదరులపై దాడి చేస్తే, ఆంధ్ర సోదరుల రక్షణకు తాము తమ ప్రాణాలైనా ఇవ్వగలమని ఆయన ఉద్ఘాటించారు.

పశ్చిమగోదావరిలో రూ 5 కోట్ల నష్టం

నర్సాపురం, తణుకు, భీమవరం తాడేపల్లిగూడెం తాలూకాలో భీభత్సం

ఏలూరు, మే 22 : తుఫాన్ తాకిడి వల్ల జిల్లాలోని డెల్టా ప్రాంతంలో అయిదు కోట్ల రూపాయల మేరకు నష్టం సంభవించిందని పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ పేర్కొన్నారు

నర్సాపురం, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం తాలూకాలు బాగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు. 50 వేల ఎకరాలలో పంట పూర్తిగా నష్టమైందని, మరి 59 వేల ఎకరాలలో పైరు దెబ్బతిన్నదని ఆయన పేర్కొన్నారు.

పాంచోట్ల పైర్లు కోయడం జరిగిందని, కోసినపైరు కొన్ని ప్రాంతాలలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని చెప్పారు. అరటి తోటలు, చెరకు ఎక్కువగా నష్టపడినాయి.

మహాళాలు చేసిన ధాన్యం కూడా తడిసి పోవడం వల్ల సరఫరాకు పనికిరాకుండా పోవడంవల్ల నిలువ చేయడం కూడా సమస్యగానే పరిగణించవచ్చునన్నారు.

అయితే కొన్ని ప్రాంతాలకు ఈ భారీవర్షాల వల్ల మంచినీటి సమస్య తీరింది. చెరువులు నిండాయని నీటిలోపూర్తిగా నిండివున్నాయి.

చెరుకుకు యీ వర్షాలు లాభదాయకం. [illegible] మొదలయిన అంటు వ్యాధులు రాకుండా నిరోధించడానికి హైదరాబాద్, తిరుపతినుంచి డాక్టర్లను కోస్తా ప్రాంతాని పంపుతున్నారు.

ఆదనపు డైరెక్టర్ డాక్టర్ మూర్తి హైదరాబాద్‌నుంచి వైద్యసిబ్బందులలో బయలు దేరారు.

తిరుపతినుంచి మరొక బృందం నెల్లూరుకు బయలుదేరి వస్తున్నారు.

నరసరావుపేటలో 800 ఇళ్లు నేలమట్టం

చెరువులుపొంగి అనేక పేటలుజలమయం మునిమాక సమీపంలో రైలుకట్టకు గండి

నరసరావుపేట, మే 22 : నరసరావుపేటలో తుఫాను భీభత్సం పరిధిగా దాదాపు 800కు పైగా ఇళ్లు నేలమట్టం అయినవి. ఇక్కడ ఉన్న రెండు చెరువులు పూర్తిగా నిండిపోయినందున వాటికి గండ్లు కొట్టి నీరు తోడి వేశారు. దీని పరిధిలోని ఈ చెరువులలోని నీరు పాత బస్టీ, కూరగాయల తోట, ఏనుగు బజారు మొదలయిన పేటల లోని వందలాది ఇళ్లు, మిద్దెలు, కొన్ని దాబాలు సుమారు నీట మునిగిపోయాయి. పూరిళ్లు, మిద్దెలు నేలమట్టమైనాయి.

తుఫాను ప్రారంభమైన తర్వాత 21వ తేదీ వరకు ఇక్కడ వర్షం కురుస్తూనే ఉన్నది. విద్యుచ్ఛక్తి సరఫరా గత అయిదు రోజులుగా పూర్తిగా బంద్ అయి నిన్నటి నుంచి పునరుద్ధరించబడింది.

మంచినీరు సరఫరా చేసే యంత్రాలు వరదలలో మునిగిపోయినందున గత అయిదు రోజులుగా పట్టణంలో మంచినీటి సరఫరా లేదు.

నరసరావుపేట పరిసర గ్రామాలన్నీ జలమయమైనవి. ఈ గ్రామాలలో వందలాది పూరిళ్లు, మిద్దెలు కూలిపోయినవి. అక్కడక్కడ చెదురుమదురుగా ఉన్న దాబా ఇళ్లు మాత్రం పడలేదు. పశు నష్టం విశేషంగా ఉన్నది. తుఫాను బాధితులకు అధికారులు సహాయ కార్యక్రమాలు చురుగ్గా సాగిస్తున్నారు. స్థానిక పెద్దలుకూడా ఈ సహాయ కార్యక్రమాలకు చేతనైనంతగా వితరణ ఇస్తూ తోడ్పడుతున్నారు.

నరసరావుపేట, మునిమాకల మధ్య చాలా దూరం రైలు కట్టకు గండి పడింది.

ఇక్కడకు 14 మైళ్ల దూరంలో ఉన్న పకిరేకల్లు గ్రామం సమీపాన ఒక యూడవుని తాలూకు గొర్రెలు సుమారు వెయ్యి వరకు ఈ తుఫానుతో చిక్కుకుని చనిపోయినవి.

కనీసం పగం పంట నష్టం

తుఫాను పీడిత ప్రాంతాల్లో పరిస్థితిపై రంగా వివరణ

హైదరాబాద్, మే 22 : పొరవంతమైన కోస్తాజిల్లాలలో కనీసం సగంపంట పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని నిన్న ఉదయం ముఖ్యమంత్రితోపాటు విమానంలో వెళ్లి తుఫాను పీడిత ప్రాంతాలను తిలకించి వచ్చిన స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా పత్రికా విలేకరులకు చెప్పారు.

సువిశాల ప్రాంతాలలో పంట పొలాలు బదునుంచి పదిఅడుగుల లోతు నీటిలో మునిగి వున్నాయని ఆయన తెల్పారు.

ఈ ప్రాంతాలలో అతిముఖ్యమైన వరి పంటను సంబంధించినంతవరకు, నీటిలో మునిగిపోయిన పంటను దక్కించుకోవాలంటే దానిని ఉప్పుడు బియ్యంగా మార్చాలనీ, అయితే అందుకు తగిన పనిముట్లు ఈ ప్రాంతాలలోని మిల్లులకు లేవనీ శ్రీ రంగా వివరించారు.

గుంటూరు జిల్లా మరీ దారుణంగా దెబ్బతిన్నదని ఆయన చెప్పారు.

పెక్కుచోట్ల గండ్లుపడిన కాలువలను, చెరువులను మరమ్మతు చేయడం చాలా పెద్ద పని అని ఆయన అభిప్రాయపడ్డారు.

పశ్చిమ గోదావరి జిల్లాలోని కొల్లేరు ఇప్పటికే నిండిపోయిందనీ, వరదనీరు మరి కొంతవచ్చి దానిలో పడినట్లయితే సరస్సు పొంగి గుడివాడ, బుడమేరు, కైకలూరుప్రాంతం ప్రజలకు కష్టనష్టాలు సంభవించడం తథ్యమనీ ఆయన అన్నారు.

చాలాకాలంగా అవసు కాకుండా నిల్చి వున్న తమ్మిలేరు, ఎర్రకాలువ, దొడమేరు పథకాలను చేపట్టినట్లయితే ఆ ప్రాంతంలో మురుగుపారుదల వసతులు బాగుపడతాయనీ, కనీసం భవిష్యత్తులోనైనా ఇలాంటి వరదల వల్ల నష్టం సంభవించకుండా ఆ ప్రాంతాన్ని కాపాడేందుకు ఈ పథకాలను త్వరలో పూర్తి చేయాలని కూడా శ్రీ రంగా అన్నారు.

రాజమండ్రి రామచంద్రపురం తాలూకాలలో పైర్లు నష్టం

తూర్పుగోదావరిలో తుఫాన్ తాకిడి : రాజమండ్రి నుంచి విజయవాడకు రైలు

(స్వంత విలేకరి)

రాజమండ్రి, మే 22 : తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి, రావులపాలెం తాలూకాలలో 1300 ఎకరాలలో [illegible] 8వ పైరు తుఫాన్ తాకిడి వల్ల దెబ్బ తగిలి, రైతులు ఎక్కువగా నష్టపోయి గురయినవారని తుక్కడ ఆల్. ఆర్. పి. లకు చేరిన సమాచారం ననుసరించి తెలుస్తున్నది.

అయిదు వందల ఎకరాలపైగా వర్షపు నీరుపైరు కూడా పై రెండు రోజుల కారణంగా నీట మునిగింది.

నేటి ఉదయం 8.30 గంటలకు రాజమండ్రినుంచి ప్రత్యేకరైలు విజయవాడకు బయలుదేరింది. రాకపోకలకు అంతరాయం కలిగి నేటికి ఆరవరోజు.



ఏజెంట్లు : ది క్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
బ్రాడిపేట్, విజయవాడ—2.

కాని శుభ్రమైన ఫ్యూయల్ సరఫరా కావడానికి ఆ పని చేయవలసింది. మైకో ఫిల్టర్ ఇన్సర్టులు మురికి అవుతుంది. ఎందుకంటే మురికిని, దుమ్మును మరి లోహపు అణువులను ఆకర్షించుకుని మీ అమూల్యమైన ఫ్యూయల్ ఇంజక్షన్ ఎక్విప్మెంటును పాడవకుండా కాపాడుతుంది.

ఉత్తమ స్థాయికాని ఫిల్టర్ ఇన్సర్టుల ధర తక్కువే. వాడుకలోకూడా అవి చాలా శుభ్రంగా ఉంటుంది. మరి చాలాకాలం మన్నికకూడా వస్తుంది. ఎందుకంటే వాటి ద్వారా మురికిని, దుమ్మును ఫ్యూయల్‌తో వెళ్ళనిస్తుంది. వడగట్టడమనేదే ఉండదు. అందువల్ల మీ అమూల్యమైన ఫ్యూయల్ ఇంజక్షన్ ఎక్విప్మెంటుయొక్క కాల పరిమితి తగ్గడంవల్ల కొన్ని వందల రూపాయలు ఖర్చవుతుంది. అందువల్ల మిగల్చడమనేదేముంది?

మైకో ఫిల్టర్ ఇన్సర్టులను కొని మీ అమూల్యమైన ఫ్యూయల్ ఇంజక్షన్ ఎక్విప్మెంటును కాపాడుకోండి. ఇండియాలో ఫ్యూయల్ ఇంజక్షన్ ఎక్విప్మెంటు తయారుచేయడంలో పెద్ద కంపెనియైన మైకో వారికి ఫ్యూయల్ ఇంజక్షన్ ఎక్విప్మెంటుకు కావలసిన పరిమాణాలు తెలుసు కాబట్టి ఆ యా పరిమాణాలకు తగినవిధంగా అత్యున్నతమైన మట్టంలో ఫిల్టర్ ఇన్సర్టులను తయారుచేస్తున్నారు. కాబట్టి మైకో వారు ఫిల్టర్ ఇన్సర్టుల శ్రేష్ఠతకొరకు పాటుపడుతున్నారు. అందుకే ఇండియాలోని డీసల్ వాహనముల మరి ట్రాక్టర్ ఉత్పత్తిదారు లందరూ మైకో ఫిల్టర్ ఇన్సర్టులనే మూలోపకరణంగా వాడుతున్నారు. మీరు కూడా మైకో ఫిల్టర్ ఇన్సర్టులనే వాడడానికి యీ కారణం చాలు. ఎల్లప్పుడు ఫిల్టర్ ఇన్సర్టులను మార్చవలసినప్పుడు మైకో ఫిల్టర్ ఇన్సర్టులనే వాడండి. అప్పుడే అసలైన మూలోపకరణం వాడడమవుతుంది.

ఏది ఎక్కువ? మైకో ఫిల్టర్ ఇన్సర్టుల ధర ఎక్కువకాదు.

అమ్మకపు ధర

1.1 లీటర్లకు

	రు.
• ప్రీ ఫిల్టర్ ఇన్సర్టు	12.00
• మైక్రో (పేపర్) ఫిల్టర్ ఇన్సర్టు	10.00
• స్పెషల్ ఫిల్టర్ ఇన్సర్టు (డిస్టిల్యూటర్ వంపుకు)	10.75
• మైకో నక్షత్రంరకం ఫిల్టర్ ఇన్సర్టు	10.00

0.5 లీటర్లకు

• ప్రీ ఫిల్టర్ ఇన్సర్టు	10.50
• మైక్రో (పేపర్) ఫిల్టర్ ఇన్సర్టు	9.50
• స్పెషల్ ఫిల్టర్ ఇన్సర్టు (డిస్టిల్యూటర్ వంపుకు)	10.25
• మైకో నక్షత్రంరకం ఫిల్టర్ ఇన్సర్టు	9.50

MICO

LICENCE BOSCH

మోటార్ ఇండస్ట్రీస్ కం. లిమిటెడ్, బెంగళూరు.

మైకో అంటే శ్రేష్ఠత

తెలంగాణా ప్రజా సమితిలో చీలిక

(1 వ పేజీ తరువాయి)

రెడ్డిని అధ్యక్షుడుగా ఎన్నుకున్నది. ఉద్యమ నిర్వహణలో ఆయన క్రియాశీలకమైన పాత్ర నిర్వహించి ఉన్నారు.

శ్రీ శ్రీధరరెడ్డి నేటిపాయింట్రం పత్రికా విలేకరులసమావేశంలో ప్రసంగిస్తూ, ఉద్యమం ద్వారా ఇష్టసిద్ధమైన లాభాలు సంపాదించుకోవ ఉద్దేశ్యంతో అమితి నాయకుల ద్వారా డాక్టర్ చెన్నారెడ్డి సమితి అధ్యక్షులుగా ఎన్నిక చేయించుకొన్నారని ఆరోపించారు.

తెలంగాణా ప్రజలకు అన్యాయాలు కావిపాడడంలో భాగస్వామినగు, ఆంధ్రప్రదేశ్ మంత్రి గాను, అంతకుముందు 1956 లో తెలంగాణా ప్రజలను మోసగించిన అమితిపరులైన డాక్టర్ చెన్నారెడ్డి వంటి దగాకోరు నాయకుడు, ఆ అన్యాయాలను పరిష్కరించడానికి నిజాయితీతో ఉద్యమం నడుపుతున్న సంస్థకు ఇప్పుడు నాయకుడు కావడం అసమంజస మని ఆయన విమర్శించారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఎన్నికను సవాలు చేస్తూ, ఈ ఎన్నిక ప్రజాస్వామికమైన పద్ధతులలో జరుగలేదని ఆయన చెప్పారు. లక్షలాది కార్యకారణ సంఘ సమావేశంలోగాని వ్యవస్థాపక సభ్యుల సమావేశంలోగాని ఆయన

తిరుపతి తాకిడి వల్ల జిల్లాలోని డెల్టా ప్రాంతంలో అయిదు కోట్ల రూపాయల మేరకు నష్టం సంభవించిందని పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ పేర్కొన్నారు

మధిరవద్ద ఏడు శవాలు దొరికినట్లు వార్త

హైదరాబాద్, మే 22 : ఖమ్మంజిల్లా మధిర సమీపంలో తుఫాను దెబ్బతిన్న కొన్ని గ్రామాలలో ఏడు శవాలు కనిపించినవని మొన్న ఇక్కడకు అధికారరీత్యా అందిన సమాచారం తెల్పుతోంది.

చనిపోయిన వారిలో ఇద్దరు స్త్రీలు, ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు సం. జ్యేష్ఠ శు. పంచమి

1969 సం. మే 23 శుక్రవారం

శుభకృత్: పంచమి: తె. 4.59, ఆశ్లేష: రా.10.40, వర్జ్యం: ప. 10.15 మొదలు 12.1 వరకు.

1969 సం. మే 24 శనివారం

శని: అష్టమి: పూర్వ, మఘ: రా.12.47, వర్జ్యం: ప. 11.43 మొదలు 1.27 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకుం దా
నొడలుంకు నవి పేయకునికి
విరాయణము పరమధర్మ వదములు వెల్లన్
(సుభాషితము)

శ్రీ విశ్వావసు సం. జ్యేష్ఠ శు. పంచమి
శుక్రవారం

తుఫాన్ భీభత్సం

—:o:—

ఆంధ్రప్రదేశ్ లో కోస్తా జిల్లాలకు తగిలిన భీషణమైన తుఫాన్ దెబ్బయొక్క భీభత్సం అంతా క్రమక్రమంగా తెలుస్తూ ఉంది. వంటలకు నష్టమేగాక, జననష్టం కూడా అవధిమితంగా ఉన్న లక్షణాలు కన్పిస్తున్నాయి. రాకపోకలు విచ్ఛిన్నం అయినందువల్ల, తింతి తిపాలా సౌకర్యాలు దెబ్బతినిపోయినందువల్ల ఎక్కడ ఏమి జరిగింది తెలియడం లేదు. కాని తెలుస్తూ ఉన్న కొద్దిమాత్రపు వార్తలను బట్టి చూచినా, ఇంతటి తుఫాన్ దెబ్బ తెలుగు దేశంలో ఇటీవల ఎప్పుడూ సంభవించిన జాడ కన్పించదు.

1952_53 ప్రాంతాలలో అంతకు ముందు 1939 ప్రాంతంలో కొన్ని పెద్ద తుఫాన్‌లు తగిలినా ఇది అన్నిటినీ మించిపోయినంత తీవ్రంగా శింది. ఇప్పుడు ఈ తుఫాన్‌లో గ్రామాలకు గ్రామాలు జల ప్రళయంలో చిక్కుకుపోయినాయి. ఆ గ్రామాలగతి ఏమైందికూడా తెలియరావడం లేదు. గుంటూరు జిల్లా నిజాంపట్నం ఉప్పెనదెబ్బతిన్నట్లుగూడా వెల్లడుపడుతున్నది. ఇట్లా ఉప్పెన ఆంధ్రప్రాంతం యొక్క సుదీర్ఘ తీరంలో ఏ ప్రాంతంలో దెబ్బతీసిందో ఏమో తెలియదు.

ఈ తుఫానుకు తక్కిన తుఫాన్‌లకు ఇది పెద్ద తేడా. ఇప్పుడు వార్తలన్నీ సరిగా రావడం లేదు. తీవ్రత స్వరూపం దర్శనం కావడం లేదు. ముఖ్యమంత్రి ప్రభృతులు విమానసంచారం చేశారు గాని అందువల్ల నీటి పనులు తప్ప ఏమీ కన్పించదు. నిజం చెప్పాలంటే ఎప్పుడు ఈ తుఫానువల్ల వార్తా సౌకర్యాలకు, రవాణా సౌకర్యాలకు దెబ్బతీసిందో, ఆ మరుక్షణంలోనే సైన్యం వారిని విమానాలనుండి సంచారంచేసి తుఫాన్ దెబ్బ విస్తృతిని, జనం జలప్రళయంలో చిక్కుకుపోయిన లక్షణాన్ని ఆరాతీయించవలసిందిగా, ఆ చిక్కుకుపోయిన గ్రామాలకు ఆహారాదిక సహాయం చేకూర్చేందుకు తోడ్పడవలసిందిగా, రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించి తీరవలసింది. ఇప్పుడు తీవ్రతుఫాన్ దెబ్బతిన్న జనాన్ని ఆదుకోవలసిపోయే సమయం తుఫాన్ దెబ్బ తగ్గి, రోగాల బాధ ఎక్కువ కాగల స్థితి ఏర్పడినా సంభవించవచ్చు. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం అటువంటి పరిస్థితిని ఎదుర్కొని ప్రజలకు తగు సహాయం జరిగేట్లు చూడవలానికి సిద్ధపడిటం అవసరం.

ఇప్పుడు తుఫాన్ బాధిత ప్రాంతాలకు సహాయం చేయడం విషయంలో అరమరికలు వద్దని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు యిచ్చింది. ఏమి సహాయం చేసినా, ముప్పు కొన్నాళ్ముందు ఊహించి తీవ్ర యొక్క స్థితిగతులు ముందు లైనవి తెలియవలసిఉంది. కలెక్టర్లదగ్గర నుంచి ఇంకా నివేదికలువచ్చిందీ లేనిదీ తెలియదు. రాజకీయ నాయకులు కూడా ఇంకా పర్యటనలకు దిగుతున్న జాడ కన్పించదు. కాబట్టి ఈ తుఫానుదెబ్బ తీవ్రత, నష్టం యొక్క విస్తృతి శాలక్రమంలో గాని బయటికి రావు

ఆంధ్రప్రదేశ్ లో తుఫానులు రావడం మామూలే అయినప్పటికీ, ఆ తుఫానువల్ల వచ్చే బాధలను తట్టుకొనేందుకు మాత్రం సరియైన కృషి ఇంతవరకు జరుపబడి ఉండలేదు. తుఫానువచ్చినా, భారీవర్షాలు పడినా, వాగులు, ఏరులు పొంగి, ఆ పొంగువల్ల ఎక్కువ నష్టం జరిగిపోతూ వస్తున్నది. ఇందు మూలంగా సగటున ఏటా 30—40 కోట్ల రూపాయలు దాకా వంటలు నష్టం అవుతున్నట్లు మిత్రా సంఘం వారు అంచనా వేసి శెన్నారు. ఇప్పుడు ఈ తుఫానువల్ల నష్టం 20_30 కోట్లతో పోయేదిగా లేదు ఒక్క కృష్ణాజిల్లాలోనే 20కోట్ల పైచిలుకు నష్టం వాటిల్లి ఉండవచ్చునని ఒక అంచనా వినిపిస్తున్నది. తిక్కిన జిల్లాలలో సంగతి ఇంకా తెలియరాలేదు. కాబట్టి ఈ నష్టం ఇప్పుడు మూడు అంకెలమీద ఉండవచ్చు నని పిస్తున్నది. ప్రభుత్వమే గనుక దూరదృష్టి కలిగి మిత్రా సంఘం సిఫారుసులను అమలుజరిపి ఉన్నట్లయితే, ఇప్పుడు వాటిల్లిన ఈ నష్టం ఇంతగా ఉండేది కాదన్నది నిర్వివాదమైన విషయం. ప్రణాళికాబద్ధతిపేర జరుగుతున్న అవ్యవస్థకు ఇది ప్రథమ ఉదాహరణం.

మరి ఈ పనులు చెయ్యడానికి అయ్యే ఖర్చు రు. 23 కోట్లకుమించదని మిత్రాసంఘం వారే విశదం చేసి ఉన్నారు ఆ 23 కోట్లకు ధనాభావం సంభవం కావడం వల్ల వ్యవసాయ దారులదగ్గర నిరాళాలువసూలు చెయ్యడం పెట్టుకున్నారు. అంటే ఆ నిరాళాలు వస్తేనేగాని పని జరగదన్న స్థితి ఇప్పటి ఉంది. ఈ స్థితిని రాష్ట్రప్రభుత్వం సరే, కేంద్రం ఎట్లా మాన్తూ కూర్చున్నదా అన్న ప్రశ్న ఉదయిస్తుంది. దేశానికి బియ్యాన్ని సమకూర్చి పెట్టే ప్రాంతంలో జరగవలసిన కొన్ని ముఖ్యమైన పనులకు 23 కోట్ల రూపాయలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి సమకూర్చి పెట్టలేకపోయినా యంటే ఏమనాలి?

తుఫాను మొదలైన అధిదైవకాలైన బాధలను గూర్చి ఎవ్వరూ ఏమీ చెయ్యలేరు. కాని వివరణామాలను ఎట్లా తట్టుకొనగలమా అనే మానవుడు తన ఉపజ్ఞచేత నిర్ణయించుకోగలడు. ఆ ఉపజ్ఞ కూడా లోపించినచోట దేవుడే దిక్కు. ఇప్పుడు ఈ తుఫాను వలన ఆంధ్రప్రజా లక్షణం కాదు. ఈ కష్టాన్ని ఆంధ్రప్రజలు ధైర్యంతో ఎదుర్కొని దేశానికి మార్గదర్శకులు కాగలరనడంలో ఎటువంటి సందేహము లేదు.

తొండల గోపవరం వద్ద చిక్కుపడిన ప్రయాణీకులు

బస్సులో ఖమ్మానికి తరలించి సికింద్రాబాద్ మీదుగా మద్రాసు పంపే యత్నం

మద్రాసు, మే 22 : డోర్నకల్ సమీపాన తొండల గోపవరంవద్ద చిక్కుపడిపోయిన సుమారు 600 మంది ప్రయాణీకులను బస్సులో ఖమ్మంపట్టు చేసున్నట్టు నిన్నరాత్రి ప్రెస్టిజ్ తిరువాల దక్షిణ మధ్యరైల్వేనుంచి దక్షిణరైల్వేకి అందిన సమాచారం తెల్పుతోంది.

ఈ ప్రయాణీకులు మే 17 వ తేదీన మద్రాసు చేరవలసిన కాకినాడ—మద్రాసు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్—మద్రాసు ఎక్స్‌ప్రెస్ బస్సులో ప్రయాణం చేస్తున్నారు. వీరు ఈ ఉపద్రవం ఖమ్మంనుంచి బస్సులో సికింద్రాబాదుకు బయలుదేరి, మధ్యాహ్నం 2 గంటలకు ఒక ప్రత్యేక రైలుబండిలో వాడీ, రాయ్‌చూర్‌లమీదుగా మద్రాసు చేరతారు. ఈ ప్రత్యేకరైలు మే 23 వ తేదీన మద్రాసు చేరవచ్చు.

మే 17 వ తేదీన మద్రాసు చేరవలసిన గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, హావురా—మద్రాస్ ఎక్స్‌ప్రెస్ బండ్లలో ప్రయాణం చేస్తూ చిక్కుపడిపోయిన ప్రయాణీకులంతో, ఒక ప్రత్యేకరైలుబండి మే 20 వ తేదీ మధ్యాహ్నం విజయవాడనుంచి బయలుదేరింది. ఆ బండి 22 వ తేదీ మధ్యాహ్నం సికింద్రాబాదు చేరుతుంది. అక్కడనుంచి అది రాయచూర్‌మీదుగా మే 23 వ తేదీ మధ్యాహ్నానికి మద్రాసు చేరుకుంటుంది.

ఇక్కడనుంచి వెళ్లే హావురా ఎక్స్‌ప్రెస్ హావురా జనతా, సర్కార్ ఎక్స్‌ప్రెస్, కాజీపేట ఎక్స్‌ప్రెస్ బండ్లు నిన్న కూడా రద్దుచేయబడ్డాయి. జి. టి. ఎక్స్‌ప్రెస్, హావురా మెయిల్, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ బండ్లు, మరొక పారిజే స్పెషల్ నిన్న సాయంత్రం మద్రాసునుంచి బయలు దేరాయి. అవి మళ్లించబడిన మార్గాలలో ప్రయాణం చేస్తాయి.

రైల్వే అధికారుల పరిశీలన

ఒంగోలు—బాపట్ల మధ్యప్రాంతంలో అపారమైన నష్టం సంభవించినట్లు తుఫాను పీడిత ప్రాంతాలలో విమానంలో పర్యటించి రైల్వేలకు కలిగిన నష్టాన్ని చూచివచ్చిన దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్, తదితర అధికారులు తెలియజేశారు. చినగంజాం—ఉప్పుగుండూర్‌ల మధ్యప్రాంతం మరీ దారుణంగా దెబ్బతిన్నది.

ఉప్పుగుండూరు—చిన్నగంజాంల మధ్య మూడు వంతెనలు బాగా దెబ్బతినిపోయాయి.

విజయవాడ—డోర్నకల్ మార్గంలో ఎర్రుపాలెం—మదిర స్టేషన్లమధ్య రైలుకట్ట బాగా దెబ్బతినిపోయింది.

కొన్నిచోట్ల రైలుమార్గం చాలదూరం మేర కొట్టుకుపోయింది. ఈ ప్రాంతంలో కలిగిన నష్టం చిన్నగంజాం ప్రాంతంలో కంటే ఎక్కువగా ఉన్నది.

మీటర్‌గేజి మార్గానికి సంబంధించి నంతవరకు గుంటూరు—దొనకొండమార్గంలో ఒక పెద్ద వంతెనకు ఇరువైపులా రైలుకట్ట తుడిచిపెట్టుకుపోయింది. కాజీపేట—డోర్నకల్ సెక్షన్‌లోనే కొండ సమీపానగల ఒక వంతెనకూడా దెబ్బతినిపోయింది.

దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. ఎన్. స్వామినాథన్‌కూడా రైల్వే ఉన్నతాధికారులతోపాటు నిన్న ఉదయం విమానంలో తుఫాన్‌పీడిత ప్రాంతాలలో పర్యటించి రైలుకట్టకు కలిగినన్నష్టాన్ని తిలకించారు.

తూర్పుకోస్తా మార్గంలో విస్తృతమైన నష్టంకలిగినట్లు వారు తెల్పారు. చినగంజాం, ఉప్పుగుండూర్ మధ్యప్రాంతం మరీ దారుణంగా దెబ్బతిన్నది. విమానంలోంచి చూస్తే, ఆ ప్రాంతమంతా పెద్ద తెరువులా కనిపించింది.

మూడు వంతెనలు ధ్వంసం

ఉప్పుగుండూరు—చిన్నగంజాంల మధ్య మూడు వంతెనలు బాగా దెబ్బతినిపోయాయి. ఈ ప్రాంతంలో రైలుమార్గాన్ని పునరుద్ధరించేక్రమం అప్పుడే ప్రారంభమైంది. ఇద్దరు చీఫ్‌ఇంజినీర్ల పర్యవేక్షణలో ఐదుబృందాలు అహర్నిశలు పనిచేస్తున్నాయి. సుమారు రెండువారాలలో ఈ మార్గం పునరుద్ధరింపబడవచ్చునని భావిస్తున్నారు.

విజయవాడ—డోర్నకల్ మార్గంలోకూడా ఎర్రుపాలెం—మదిర స్టేషన్ల మధ్య రైలుకట్ట విపరీతంగా దెబ్బతినిపోయింది. ఈ మార్గంలో కొన్నిచోట్ల రైలుకట్ట చాలా దూరంమేర కొట్టుకుపోయింది. చిన్నగంజాం ప్రాంతంలోకంటే కూడా ఇక్కడ రైలుకట్టకు ఎక్కువ దెబ్బతగిలింది. దీనిని పునరుద్ధరించేందుకు మూడు వారాలకుపైగా కాలం పడుతుందని భావిస్తున్నారు.

పామర్రు—ఇమ్మంలం మధ్యగల ఒక వంతెన లాలూకు స్తంభం ఒకటి కొట్టుకుపోయింది. రాయనపాడ—విజయవాడ మధ్యగల బస్సులో విజయవాడవైపు భాగం కొట్టుకుపోయింది.

డోర్నకల్—విజయవాడమధ్య రైలుమార్గానికి పలుచోట్ల గండ్లు పడిన కారణంగా కాజీపేట—హైదరాబాదు—మద్రాస కంబైన్డ్ ఎక్స్‌ప్రెస్ బండి తొండంగోపవరం వద్ద చిక్కుపడిపోయింది.

అమ్మనబ్రోలువద్ద చిక్కుపడిపోయిన సర్కార్ ఎక్స్‌ప్రెస్, ప్యాసింజరుబండ్ల ప్రయాణీకులను ట్రాలీలలో ఒంగోలు తీసుకువెడుతున్నారు.

గుంటూరు — దొనకొండ మీటర్‌గేజి మార్గంలో మనుమాక — నుదురుపాడు స్టేషన్లమధ్య పడిన గండ్లను సుమారు ఒక వారం రోజులలో మరమ్మతు చేయవచ్చు నముకుంటున్నారు.

తొండలగోపవరం స్టేషన్‌చుట్టూ ఇంకా చాలా అడుగుల లోతున నీరు నిల్వ ఉన్నది. విజయవాడ—చిన్నగంజాంల మధ్య నిన్నటి నుంచి పగటిపూట అటునుంచిఇటు, ఇటునుంచి అటు ఒక్కొక్కరైలు చొప్పున షటిల్ సర్వీస్ నడుపుతున్నారు.

తొండం గోపవరంవద్ద చిక్కుపడిన ప్రయాణీకులకు విమానంద్వారా ఆహారం అందజేశారు. వారిని అక్కడనుంచి తరలించేందుకు కృషి ప్రారంభమైంది. నిన్నరాత్రికి సుమారు 200 మంది ప్రయాణీకులను జీపులలోనూ, ట్రక్కులలోనూ తొండలగోపవరంనుంచి మదిర స్టేషన్‌కు చేర్చారు. మిగతావారిని కూడా ఈ సాయంత్రంలోగా తీసుకురావడం జరుగుతుందని రైల్వేవర్గాల వారు భావిస్తున్నారు.

వించిపేటలో మూడు యిళ్ళు కూలినవైనం

విజయవాడ, మే 21 :

ఈ రోజు సాయంత్రం ఇక్కడ వించిపేటలో మూడు ఇళ్లు తుఫాను తాకిడికి కూలిపోయాయి. ఈ ఇళ్లల్లో కాపురం ఉంటున్న 7 కుటుంబాలవారు నిరాశ్రయులైపోయారు. అయితే ప్రాణనష్టం ఏమీ లేదు.

దుర్గ గుడికి పోయే మాట్ రోడ్డుమీద కొండనుండి పెద్ద పెద్ద రాళ్లు అడ్డంగా పడి రాకపోకలకు ఎంతో అంతరాయం ఏర్పడింది. వాహనాల మీద పోయినవారు వంకర టింకరులు 'డాబు' చేసినట్లు పోవాల్సి వచ్చింది.

నిన్నటి రోజు కృష్ణలంకలో కరకట్ట గండ్లు పడుతుందేమోనన్న భయంతో రక్షణకు కరకట్టమీద మట్టి పోస్తూన్న ఒక వ్యక్తి విద్యుదాఘాతంవల్ల మరణంపాలయ్యాడు.

ఇస్లామ్ పేటలో జలమయమైన రోడ్లగుండా ప్రజలను సురక్షితంగా చేరుస్తున్న ఒక వ్యక్తి ప్రవాహ తాకిడికి లోనై మరణించాడు.

పట్టణంలో అనేక చోట్ల పూరి గుడిసెలు పడిపోయినట్లు వార్తలు అందుతున్నాయి.

కృష్ణానది నీటిమట్టం ఈ సాయంత్రానికి 9 అడుగులకు తగ్గిపోయింది. పొంగిన బుడమేరు నీరు ఇప్పుడు కృష్ణలోకి ప్రవహించటం వల్ల కైకలూరు ప్రాంతం వైపు ప్రవహించే ప్రమాదం తప్పి పోయింది జిల్లా కలెక్టర్ శ్రీ సి.ఎస్. శాస్త్రి ఈ రాత్రి ఆంధ్ర పత్రిక ప్రతినిధితో చెప్పారు.

బుడమేరు అతి విస్తీర్ణంగా పారే పుట్టగుంట వద్ద గండిపడి అనేక గ్రామాలు జలమయమైనాయనికూడా ఆయన తెలియజేశారు.

ఈ గండివల్ల ఇప్పుడు విజయవాడనుండి ఏలూరు వెళ్లడానికి భీమవరం వెళ్లి అక్కడినుండి ఏలూరు వెళ్లాల్సి ఉంటుందని ఆయన విశదం చేశారు.

రాష్ట్రప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ సభలు వాయిదా

గుడివాడ, మే22ఇక్కడజరగనున్నఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ 9వ రాష్ట్ర మహాసభలు, తుఫాను భీభత్సం కారణంగా జూన్ 3, 4, 5 తేదీలకు వాయిదా పడినట్టు మహాసభ అధ్యాపనమండలి వారు ప్రకటించారు.

దివిసీమలో విపరీత నష్టం

(స్వకీయ వార్త)

బందరు, మే 21 : దివిసీమలో తుఫాను వలన ప్రతివారు నష్టానికి గురి అయినవారు. దాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది. మామిడితోటలు నుట్టలు నుట్టలుగా అవనిగడ్డలో పోశారు. లారీల ద్వారా విజయవాడ, హైదరాబాద్ ఎగుమతి చేస్తున్నారు. అరటి తోటలు పూర్తిగా ధ్వంసమైనాయి. సముద్ర తీర గ్రామాలు సముద్రపు కెరటాలవలన తీవ్ర నష్టానికి గురి అయినట్లు వార్తలు వస్తున్నాయి. హామాయంలోక రేవులో మునిగిపోయిన ఆరు లాంచీలను బయటకు తీయటానికి వాలంటీరులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. చేపల పడవలు 50 వరకు నష్టపోయినట్లు తెలుస్తూంది. కృష్ణాజిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణారావుగారు గ్రామాలలో పర్యటించి ప్రజలకు వచ్చిన ఈ నష్టం విషయాన్ను గురించి తెలుసుకుంటున్నారు.

దివిసీలూకా తహసీల్దారు శ్రీ పెద్దిరాజాలుగారు పర్యటనలోనే గ్రామాలలో తిరుగుతూ సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. డివ్యూటీ కలెక్టరు శ్రీ శ్రీనివాసమూర్తి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ సత్యనారాయణ, శ్రీపూర్ణచంద్రరావు, బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ జయరామారావుగార్లు పంటలను ఏ విధముగా నష్టపోయిందీ పరిశీలిస్తున్నారు. తాలూకా బ్లాకు పిబ్బందంతా గ్రామాల వెంట వెళ్లి పరిస్థితులను పరిశీలిస్తున్నారు.

గోరుచుట్టుమీద రోకటి పోటుగా పర్వము, తుఫాను, సముద్రపు పోటులతో పాటు, కృష్ణానది వరదకూడా ఉధృతంగా వస్తూ ఉంది. 14వ తేదీనుండి ఈ రోజు వరకు, విడతెరిపి లేకుండా వర్షపు జల్లులు వస్తూనే ఉన్నాయి. గ్రామాలు మునుగుతూ నిండిపున్నాయి. ప్రజల ఆరోగ్యమునకు కూడా భంగకరమవుతుందనే ఆందోళన పడుతున్నారు. చాలామంది కూలి లేక పస్తులున్నారు. కొనుక్కుందామంటే బియ్యము దొరకక కొంతమంది బాధపడుచున్నారు. సీమలో పరిస్థితులు చాలా తీవ్రముగా వున్నాయి.

—:o:—

మంగళగిరి ప్రాంతంలో తోటల నష్టం

మంగళగిరి, మే 21 : మంగళగిరి నియోజక వర్గంలో పెదవడ్లపూడి, చినవడ్లపూడి, నూతక్కి, చిర్రావురు, యెల్లెంపూడి, గుండిమెడ, పాతూరు, కుంచనపల్లి, తాడేపల్లి, పెనుమాక,మంగళగిరి, ఆత్మకూరు,ఇప్పటము, వడ్డేశ్వరము, చినకాకాని, చిలువురు, కొండూరు, పెనుమూరి, రామచంద్రపాలెము, నంబూరు, ఉప్పలపాడు, తక్కెళ్లపాడు వేజెండ్ల, వగైరా 40 గ్రామాదులలో తుఫాను గాలులకు, కుండపోతగా కురిసిన వర్షములకు వరిగడ్డి వాములు,తోటలు, అరటి, కొబ్బరి, వంగ, పొట్ల, బీర, కాకర, గోరు చిక్కుడు, మొదలగు కూరగాయల పైర్లన్నీ దాళవారి పైరునూనిడిపోటలమ్నారెరకుమొదళ్లవరిగి 1న్నరగజముల లోతు నీళ్లలో దెబ్బతిన్నాయి. 20 లక్షల రూపాయల మేరకు నష్టము సంభవించినట్లు తెలుస్తున్నది. గ్రామాదుల లోని, పల్లపు ప్రదేశములోని పూరి ఇండ్లు మాటికి 70 వంటలు, గోడలు పడిపోయి, కప్పులు కొట్టుకొని పోయాయి. పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, వేలాది చచ్చిపోయినాయి. వడ్లపాతరలలోని వడ్లు, నీళ్లపాలై వచ్చి వేలాది బస్తాలు తడసి పాడయిపోయాయి. ప్రజలు, పశువులు యిబ్బందులు పాలయినారు. నిరాశతో 98 సంవత్సరాల వృద్ధుడు ఒకరు తన జీవితకాలములో యింత వర్షము, గాలి, యీ ప్రాంతములో వచ్చి, ఇండ్లకు, నీళ్లు ఎక్కుటఎప్పుడు ఎరుగనని చెప్పినారు భూములలోనికి తోలిన ఎరువు కుప్పలు కొట్టుకొని పోయినాయి.

రాష్ట్ర ప్రభుత్వం వారు స్థానిక సంస్థల వారు గ్రామాదులలో పర్యటించి, ఇండ్లు పడిపోయిన వారికి, తిన తిండిలేని వారికి, ఆర్థిక సహాయము, బియ్యము యిప్పించి ప్రజల కష్టముల నివారింపవలసినదిగా శ్రీ అన్న సూర్యనారాయణ (స్వతంత్ర పార్టీ) కోరుతున్నారు.

తుఫాన్ తాకిడివల్ల కోస్తా జిల్లాలో 30 కోట్ల నష్టం

సహాయ కార్యక్రమాలకు విజ్ఞప్తి

తెనాలి, మే 22 : తుఫాన్ తాకిడివల్ల కోస్తాజిల్లాలలో అయిదు లక్షల ఎకరాలలో దాళ్వాపైరు పూర్తిగా నాశనమైందని ముఖ్యమంత్రికి సమర్పించిన వినతిపత్రంలో శాసన మండలి సభ్యుడు శ్రీ కె. లోకయ్య పేర్కొన్నారు.

భూములు నీటమునిగి ఉన్నాయి. రెండు మూడు రోజులవరకు నీరుబయటికి పోవడానికి అవకాశం గోచరించడంలేదు. రేవెళ్లి, తెనాలి తాలూకాలలో భూములపైగా నీరు ప్రవహిస్తున్నది. వామిడితోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అరటితోటలు మేనుట్టపైనాలు. కొబ్బరి తోటలుకూడా దెబ్బతిన్నాయి. కార్మికులు, కూలీలు ఎక్కువగా నష్టపోయినారు. పశువుల కాపరులు చాలాచోట్ల దెబ్బతిన్నారు. పశువులు గ్రామం ఎక్కువగా కొట్టుకుపోయింది.

కృష్ణా పశ్చిమడెల్టాలో కాలువలకు ఎక్కువ నష్టం వాటిల్లింది. అనేకచోట్ల గండ్లు పడినందు లోడ్లపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అయిదు రోజులు విద్యుత్ సరఫరా లేకపోయింది. కమ్యూనికేషన్లు లేకుండా పోయాయి అని శ్రీ లోకయ్య తమ వినతిపత్రంలో వివరించారు.

ప్రభుత్వం వారు వెంటనే ప్రజలను ఆదుకునికి గురయిన రైతాంగాన్ని, పేదప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. రైతులు తీవ్రపడిన బుణాలను వాయిదా వేయాలని, పేదలకు ఇళ్ళు కట్టుకోవడానికి ధనసహాయం చెయ్యాలని అన్నారు. తెగిపోయిన చెరువుకట్టలను, కాల్వకట్టలను వెంటనే సరిచేయుట చేయించాలన్నారు. చౌక డిపోలు ప్రారంభించాలని కోరారు.

స్వతంత్ర యూత్ ఫోరం కార్యదర్శి విజ్ఞప్తి

గుడివాడ, మే 22 : తుఫాన్‌వల్ల కృష్ణా జిల్లాలోని బందరు, గుడివాడ, కైకలూరు తాలూకాలలో దాళ్వాసంటకు జరిగిన నష్టం పూహించ వీలులేకుండా ఉన్నదని ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర యూత్‌ఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీ పిన్నమనేని భూపతిరాయుడు ఒక ప్రకటనలో పేర్కొంటున్నారు.

వంటలు, పశువులు శీఘ్రమాత్రకాన్ని ప్రభుత్వంవారు సత్వరమే అందు జరుపవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇళ్లు కూలి భూస్థాపితమైన శవాలు

11 శవాలకు దహనక్రియలు

విజయవాడ, మే 21: 18వ తేదీ వెళ్లవారు రూమున ఇక్కడ పల్లిళ్ళార్జున పేటలో ఇంద్రకీలాద్రి కొండమీద సత్యనారాయణస్వామి ఆలయ మీదంగా ఇళ్లు కూలి భూస్థాపితం అయినవారన్న 11 మంది శవాలు అన్ని ఇప్పుడు బయటపడ్డాయి. సుమారు 27 గంటలపాటు 12 అడుగుల లోతు త్రవ్వారు.

19వ తేదీ ఉదయంనుండి ఈ మధ్యాహ్నం 3 గంటల వరకు త్రవ్వుతూనే ఉన్నారు. ఇంతవరకు 12 అడుగులు త్రవ్వినతరువాతగాని 11 శవాలు బయటకుతీయటం సాధ్యంకాకపోయింది.

నిన్న సాయంకాలానికి 6 అడుగులు త్రవ్వగా మీదట 5 శవాలు బయటపడ్డాయి. వాటిని వారి బంధువులకు చూపెట్టమని పోలీసు అధికారులు చెప్పారు.

ఈ రోజు ఉదయం 8 గంటలకు మళ్లీ త్రవ్వకం ప్రారంభించి మరో 6 అడుగులు త్రవ్వగా మీదట మరో 6 శవాలు కనిపించాయి

వీటినన్నిటిని బయటకు తీసి మున్సిపల్ లారీలో పోలీసు అధికారులు దహనక్రియలు చెయటానికి సాయంత్రం 4—30 గంటలకు బయలుదేరారు.

4 లక్షల ఎకరాలలో దాళ్వా ధ్వంసం

కోస్తా జిల్లాలలో తుఫానువల్ల కలిగిన నష్టంపై రెవిన్యూ మంత్రి వివరణ

హైదరాబాద్, మే 22 : కోస్తా జిల్లాలలో తుఫాను మూలంగా వాలుగు లక్షలకుపైగా ఎకరాల భూమిలో దాళ్వాసంట పూర్తిగా దెబ్బతినిపోయిందని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నిన్న మధ్యాహ్నం ఇక్కడ పత్రికా విలేకరులకు తెల్పారు.

ఈ కారణంగా బియ్యం ఉత్పత్తి రెండు లక్షల టన్నుల మేరకు తగ్గుతుందని ఆయన చెప్పారు.

చెరుకు, అరటి, పొగాకువంటి వాణిజ్య పంటలకు కూడా చాలా విస్తారమైన నష్టం వాటిల్లినట్లు శ్రీ రాజు తెలియజేశారు.

పంటలకు, ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తులకు "భారీ" నష్టం కలిగిందని రెవిన్యూ మంత్రి అన్నారు. ఈ నష్టం కొన్ని కోట్ల రూపాయల మేరకు ఉంటుందని ఆయన చెప్పారు. రోడ్లు, రైలు, టెలికమ్యూనికేషన్ పనులపాయాలు పూర్తిగా విచ్ఛిన్నమయ్యాయి. వందలాది పంట చెరువులకు గండ్లుపడ్డాయి. గుంటూరు కాలువకు పెక్కుచోట్ల గండ్లు పడ్డాయి.

గుంటూరు—విజయవాడల మధ్య రోడ్డు మీనపో జాతీయ రహదారులలోనూ, వివిధ జిల్లాల మధ్యకల రోడ్లలోనూ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

బుడమేరు, తదితర వాగులు కట్టలు తెంచుకుని ప్రవహిస్తున్నందున కృష్ణాజిల్లాకి వరద వస్తుందని అనుకున్నదేనని, కృష్ణాజిల్లాలో సంవత్సరం మొత్తం మీదపడే వానలో 75 శాతం వాలుగు రోజులలో కురిసిందని రెవిన్యూ మంత్రి తెల్పారు.

గుంటూరు జిల్లాలో తుఫాను బాధితులకు అవసరమైన సహాయం లభింప జేసేందుకు, వరదలలో చిక్కుకుపడిన వారిని రక్షించేందుకు కలెక్టరు, స్థానిక అధికారులు రాత్రిం బవళ్లు పని చేస్తున్నారని ఆయన వివరించారు.

బాధితులకు ఆహారం, వస్త్రాలు, నుండు సరఫరా చేసేందుకు, రవాణా తదితర సదుపాయాలు కల్పించేందుకు ఎలాంటి పరిమితులతోనూ నిమిత్తం లేకుండా ప్రెజరీలనుంచి డబ్బు తీసుకునేందుకు కలెక్టర్లను అనుమతించినట్లు శ్రీ రాజు వెల్లడించారు.

మూడు జిల్లాలలోనూ సహాయ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వయంత్రాంగాన్ని యావత్తు వినియోగించడం జరిగిందని ఆవసరమైనచోట్ల సహాయం అందజేయడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తుందని రెవిన్యూ మంత్రి వివరించారు.

తుఫాను పీడిత ప్రాంతాలలో తాము పర్యటించగలమని కూడా శ్రీ రాజు తెలియజేశారు.

కిసాన్ కాంగ్రెసు కార్యకర్త కర్తవ్యం

విజయవాడ, మే 22 తుఫానువల్ల యిబ్బందికి గురయినవారు పరిస్థితిని గట్టుకోవడానికి అవసరమైన విశ్వాసాన్ని వారలో పెంపొందాలని, ప్రభుత్వం అందజేసే సహాయం అవసరమైనవారికి సక్రమంగా అందే లాగున తమ దాలని గ్రామాలలోని కిసాన్ కాంగ్రెస్ తదితర సంఘ సౌకర్యాలకు పి.సి.సి ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. ఎల్. నందగిరావు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానికులు చేయగల సహాయాన్నికూడా సరిగా అందచేయాలన్నారు.

తుఫాన్ బాధితుల పట్ల తమ సంతాపాన్ని వ్యక్తపరిచారు.

ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. రైతులు తీవ్రపడిన బుణాలను వాయిదా వేయాలని, పేదలకు ఇళ్ళు కట్టుకోవడానికి ధనసహాయం చెయ్యాలని అన్నారు. తెగిపోయిన చెరువుకట్టలను, కాల్వకట్టలను వెంటనే సరిచేయుట చేయించాలన్నారు. చౌక డిపోలు ప్రారంభించాలని కోరారు.

ఉద్దరాజు రామం, గుంటూరు బాపనయ్యల విజ్ఞప్తి

విజయవాడ, మే 22 : మేలో సంభవించిన అకాలవర్షంవల్ల, గాలివల్ల వినాశకరమైన నష్టం సంభవించిందని శ్రీ ఉద్దరాజు రామం, శ్రీ గుంటూరు బాపనయ్యలుపేర్కొంటున్నారు. పండిన దాళ్వాసంట నీటిపాలయిందని, ఇళ్ళకూలి వేలాది కూలిజనం ఇబ్బందులు పాలయినారని వారు పేర్కొన్నారు. ఆ నష్టాన్ని అయిన కోరారు.

కోస్తాజిల్లాలలో తుఫానువల్ల సంభవించిన నష్టం 33వ కోట్లమేరకు ఉండవచ్చునన్నారు. ఎట్టిజాప్యం లేకుండా సహాయ కార్యక్రమాలు అమలుపరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. కిరోసిన్ యివ

"విచిత్రకుటుంబం"లో ఎన్ టి. రామారావు

"కన్నుల పండుగ"లో కె. ఆర్. విజయ

పలువిచిత్ర సమీక్షలు

దుక్కరిదొంగ - చక్కని చుక్క

రవిచిత్ర పిక్చర్స్‌వారు నిర్మించిన ఈ చిత్రం పెద్దమనుషులుగా బయిటికి వుళ్ళవుగు పెద్దలే స్మగ్లర్లు పుంటారని, అలాగే పరిస్థితుల ప్రభావానికి సరిలయి, దుష్ట శక్తుల లయంలో చిక్కుకున్న సజ్జనులు కూడా పుంటారని రుజువవుతుంది.

గ్రాడ్యుయేట్ అయివుండి కూడా ఉద్యోగం దొరకక, తిక్కా లాగులూ తన తల్లినీ, తనను పోషించుకుంటూ పరువుగా బ్రతుకుతున్న గోపీ, పరిస్థితుల ఒత్తిడివల్ల దుష్ట శక్తుల వలయంలో చిక్కుకుంటాడు. తన పోలికలతోనే వున్న ఒక వ్యక్తి గోపీకి ధనాశజూపి, తన పేరుతో తనగదిలో ఒక వెలలోలలు వుండమని చెప్పి మాయమవుతాడు.

వరిచాల వజ్రాలను అపహరించి మాయమైన ఆ వ్యక్తికోసం పోలీసులు గాలిస్తూ, అదే పోలికలవున్న గోపీయే దొంగ అని అనుమానిస్తారు.

ఈ వజ్రాలకోసం భయంకర్ అనే దొంగల ముఠా నాయకుడు ప్రయత్నిస్తుంటాడు. ఈ వజ్రాలు గోపీ అధీనంలో వున్నాయన్న అనుమానంపై భయంకర్ ముఠా అతనిపై దాడి చేయబడుతుంది.

ఆ వుళ్ళోనే వున్న దాదాముటా గోపీని తమ ముఠాలోకి తిప్పుకుంటారు. ఈ వలయంలో చిక్కుకున్న నిర్దోషి, అమాయకుడయిన గోపీ నిజాయితీని తల్లికూడా శంకిస్తుంది.

ఒక డాక్టర్ దగ్గర అప్రెంటిస్‌గా వున్న గోపీని ప్రేమిస్తాడు. డాక్టర్ దగ్గరవున్న ఒక అద్భుతమైన పార్మూలా కాగితాల కోసం దాదాముటా ప్రయత్నిస్తుంటాడు. డాక్టర్‌ను హత్యచేసి, అప్రెంటిస్ గోపీని తమ బందీగా వారు పట్టుకుపోతారు. గోపీని విడిపించే ప్రయత్నంలోవున్న గోపీకూడా వారు నిర్బంధంలో వుంటారు. పార్మూలా కాగితాల భయంకర్ ముఠాకు దక్కుతాయా? పరిణామ వజ్రాలు దాదా ముఠా దొరుకుతాయి. వారుభయులూ వీటిని సూర్యకాంత ప్రయత్నంలో వుండగా పోలీసులకు పట్టుబడతారు. గోపీ నిర్దోషిత్వం బుజువు అవుతుంది.

ఈ చిత్రంలో కృష్ణ, విజయనిర్మల, నిజయలలిత తమ పాత్రలను బాగా పోషించారు. రాజబాబు చక్కని హాస్యం అందించాడు. శంకర్ రాజనాల, సత్యనారాయణ, భూపాల, త్యాగరాజు, అర్జా జనార్దనరావు, పినాకపాణి, నూతి ప్రభృతులు నటించిన ఈ చిత్రం మంచి కాలక్షేపాన్ని, వినోదాన్ని కలిగిస్తుంది. కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్రనిర్మాత వై. వి. రావ్. సంగీతం సత్యం. పూర్ణా పిక్చర్స్ విడుదల. ప్రస్తుతం విజయవాడ వినోదా తీస్‌లో ప్రదర్శింపబడుతోంది.

—గాంధి

ఆస్తులూ అంతస్తులు

డబ్బుంటే కొండమీద వున్న కోతినయినా క్రిందకు దింపవచ్చునని సామెత వున్నది. కాని సొమ్ముతో సాధించలేని వస్తువులు కొన్ని వున్నాయని శ్రీ ప్రొడ్యూస్ వారి "ఆస్తులూ—అంతస్తులు" చిత్రం నిరూపిస్తుంది.

శ్రీమతి రమాదేవి ఆపూరి మహిళామండలికి అధ్యక్షురాలు. సంపన్నురాలు. తనను ప్రధాన మంత్రిని చేస్తానంటే చాలు, ఎటుటి వారికి వేలకువేలు విరాళాలు యిస్తుంది. బీదవారు ఎవరైనా పీదరించుకొని కనబడగూడదు. ఆవిడ భర్త రమానాథరావు భార్యానిదేయుడేకాని పనిని సాధుమాలం చేసుకోగల యుక్తిపరుడు. వారికి శాంతి అనే కుమార్తె, బాబ్జీ అనే కుమారుడు వున్నారు. శాంతి శంకర్ అనే నిరుపేద యువకుడిని ప్రేమిస్తుంది. అతడ్నే వివాహం చేసుకొంటానంటుంది. ఈమాట విని రమాదేవి హృదయంలో అగ్నిపర్వతం ప్రేలుతుంది. శంకర్ తమ అంతస్తుకు తగినవాడు కాదంటుంది. రమానాథరావు యుక్తివన్ని శాంతి, రేగినళ్ళు అమ్ముకొనే పిల్లను ప్రేమించిన బాబ్జీల వివాహం జరిపిస్తాడు. శంకర్‌ను యిల్లరికం తెస్తాడు. రమాదేవి అల్లుణ్ణి సూటిపోటి మాటలతో వేధిస్తుంది. ఒకనాడు శంకర్ త్రాగే పాలలో విషం కలుస్తుంది. ఆ విషయం తెలుసుకొన్న శాంతి భర్తతోసహా కట్టుబట్టలతో యిల్లువిడిచి వెళ్ళిపోతుంది.

రమాదేవి మనసు మారుతుందా? ఆస్తులు—అంతస్తులు అనే పట్టీలవుల పోయి అందరూ కలుసుకొంటారా అనే ప్రశ్నలక్కు తెరపై ఎలాంటి అందరగోళం లేకుండా సాఫీగా సమాధానం లభిస్తుంది.

ముళ్ళపూడి వెంకటరమణ వ్రాసిన కథను దర్శకుడు వి. రామచంద్రరావు అతి నేర్పుగా సెమ్యాలాయిడ్‌పై చిత్రీకరించారు. చిత్రంలో అనవసరమైన మసిప్పియుద్దాలు లేవు. నాలుగే నాలుగు పాటలు వున్నాయి. ఈ పాటలు నటుల నటన, రమణ మాటలు చిత్రాన్ని అన్ని తరగతుల ప్రజలను అలరించేవిగా చేశాయి.

శాంతిగా వాణిశ్రీ చూపిన నటన మరువ లేనటువంటిది. మొదట్లో ఆస్తిపరులయిన కూతురిగా ఎంత బాగా నటించిందో తర్వాత బీదవానిని ప్రేమించి తల్లిని ఎదిరించి అతణ్ణే వివాహమాడిన సంస్కారవతిగా కూడా అంత బాగా నటించింది.

రమాదేవిగా ఎస్. వరలక్ష్మి కూడా పరిణతి చెందిన నటనను ప్రదర్శించింది. శాంతి వివాహం సమయంలో వాణిశ్రీకి, వరలక్ష్మికి మధ్య జరిగిన వాగ్వివాదం ప్రేక్షకులచేత "వహ్వా" అనిపిస్తుంది.

రమానాథరావుగా రేలంగి సమర్థవంతంగా ఆ పాత్రను పోషించి, పంచితండ్రి అనిపించుకొన్నాడు. బాబ్జీగా పద్మనాభం, అతని ప్రియురాలుగా విజయలలిత తమ పాత్రలను మెప్పించారు.

కొసరాజు, ఆరుద్ర, దాశరథి, అప్పలాచార్య వ్రాసిన పాటలలో కోదండపాణి సంగీత దర్శకత్వంలో సుశీలపాడిన "రేగిపళ్ళు" పాట సుశీల, సుబ్రహ్మణ్యం పాడిన ఒకప్పటి పాదామ పూపాలవాహినిలో అనేవి ప్రజాదరణ పొందుతాయి.

ఈ చిత్రంలో మరో విజేత వి. ఎస్. ఆర్. స్వామి ప్రతిభావంతమైన ఛాయాగ్రహణం. వెలుగునీడలను ఆయన చిత్రీకరించినతీరు రవజ్జల ప్రశంసలను అందుకొంటుంది.

వాణిశ్రీ నటనకు, ముళ్ళపూడి వెంకట రమణ మాటలకు 'ఆస్తులు—అంతస్తులు' చేసూచిన ఈ చిత్ర నిర్మాతలు సుందర్‌లాల్ నహాతా, డూండీ. ఆంధ్రలో దీనిని రాజశ్రీవారు విడుదల చేశారు.

—వి. ఆర్

• • •

బాలీవుడ్ నటి లానాటర్నర్ తన 49 వ ఏట 6 వ భర్తకు విడాకులు యిచ్చింది. ఆమె యిప్పుడు 'కుమారి' అయింది. ఆమె యిటీవలనే 38 సం. ల వర్తకుని వివాహమాడింది. . విడాకులిచ్చింది. ఈమెకు యీ 'విడాకులు' అరవది.

'అమాయావన్ కుమారి'లో ఆళ్వారెడ్డి, ధర్మేంద్ర

శారద పాప్ సంగీతం

వేద్యగాయని శారద స్వయంగా వ్రాసిన "పాప్ సంగీతం" పాటలను ఇటీవల బొంబాయి హెచ్. ఎం. వి. స్టుడియోలో రికార్డు చేశారు. ఈ పాటలకు శారదే స్వయంగా బాణీలు కూర్చింది. అమెరికన్ పాప్ సంగీతం ప్రభావం భారతీయ యువతరంపై అధికంగా వున్న ఈనాడు శారద హిందీలో పాప్‌సంగీత దోరణిలో పాటలువ్రాసి, బాణీలు కూర్చి స్వయంగా పాడడం మెచ్చుకోదగిన విషయం.

సాధి

నైజయంతిమాల, రాజేంద్రకుమార్‌లు నాయికా నాయకులుగా శ్రీ ధర్ దర్శకత్వంలో పినస్ పిక్చర్స్ వారు నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం 'సాధి'.

ఈ నెలలోనే రామకృష్ణ ఫిలిమ్స్ వారిద్వారా ఆంధ్రలో విడుదల.

'ఆదర్శకుటుంబం'లో విజయలలిత

"జన్మభూమి"లో కాంతారావు

అవీ - ఇవీ - అన్నీ

విదేశాలకే నగ్న దృశ్యాలు

బ్రిటన్‌లో తీసిన "లివింగ్ ఫ్రీలింగ్" అనే చిత్రంలో 10 సంవత్సరాల వయస్సు గల అందాల నటి ఫ్రాంకోయిస్ పాస్కాల్‌చేత కొన్ని 'నగ్న' సన్నివేశాలు నటింపచేశారు. కాని యీ నగ్న దృశ్యాలు కేవలం విదేశాలకు ఎగుమతి చేసే చిత్రం యొక్క కాపీల లోనే వుంటాయి. బ్రిటన్‌లో ప్రదర్శించే యిదే చిత్రంలో యీ దృశ్యాలను యింకా కొంచెం సభ్యంగా వేరే చిత్రీకరించి చేర్చారు. ఈ చిత్రంలోని నగ్న దృశ్యాలలో మొదట తాను నటించటకపోయినా పని బాగా 'పిస్కీ' త్రాగింది నటింపబడేశారనీ విశేషరులకు ఆ నటి వెల్లడి చేసింది.

ఇంగ్లండ్‌లో ఇండో-పాక్ చిత్రం

ప్రఖ్యాత పహిల్వాన్ నటుడు 'నిర్మాత దారా సింగ్ ఇండోపాక్ చిత్రం ఒక దానిని తీయాలనుకున్నాడు. అతని ప్రయత్నం ఫలిస్తే భారత తారలు, పాకిస్తాన్ తారలు కలసి నటించే చిత్రం ఒకటి తయారు కావచ్చును కానీ దీనిని యిక్కడ కాని పాకిస్తాన్‌లో కాని నిర్మించటం సాధ్యం కాదని దారాసింగ్ గ్రహించాడు. ఇంగ్లండ్‌లోవున్న ఒకరిద్దరు భారతీయ నిర్మాతలను, ఒకరిద్దరు పాకిస్తాన్ నిర్మాతలను కూడా దారాసింగ్ యీ విషయమై కదుపుతున్నాడు. ఈచిత్రానికి షూటింగు బ్రిటన్‌లో జరపాలనీ పాకిస్తాన్ తార కథానాయికగా వుండాలని దారాసింగ్ అభిలషిస్తున్నాడు. తాను కథానాయకుని గా నటించాలని కూడా అనుకుంటున్నాడు.

ఇంగ్రిడ్ బెర్గ్‌మన్

20 సంవత్సరాల తర్వాత హాలీవుడ్‌కు వచ్చి ప్రఖ్యాత ఆంగ్ల తార ఇంగ్రిడ్‌బెర్గ్‌మన్ ఒక చిత్రంలో నటిస్తున్నది. ఈ మహానటి యీసారి నటిస్తున్న చిత్రం పేరు "కాట్జ్‌ఫ్లవర్"

ఈ చిత్రం కొలంబియా స్టుడియోలో షూట్ చేయబడుతున్నది. ఆమె మరో చిత్రములో కూడా నటించనున్నది. ఆ చిత్రం పేరు 'ఎ వాక్ ఇన్ ది స్ప్రింగ్'

ధర్మేంద్రా ఇల్లు

అతి త్వరగా పాపులర్ అయిన నటుడు ధర్మేంద్ర బ్రహ్మాండమైన కొత్త యిల్లు కట్టుకున్నాడు. దాని పేరు 'మమతా' అని పెట్టాలి అనుకుంటున్నాడు. దానికి కారణం యీ మాట తల్లి ప్రేమను సూచించుతుందనికూడా ఆ నటుడు చెప్పాడు.

'సంధికిళ్యాణి - దొంగలలో దొరలు'లో విజయలలిత, [illegible]

సినిమాలో నటించిన జాక్విలిన్ (కెనెడీ)

హత్య కాపింపబడిన అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెనెడీ భార్య జాక్విలిన్ కెనెడీ ధనికుల కోటీశ్వరుడు సోనాసిస్‌ను వివాహమాడింది. ఆమె ఒక టెలివిషన్ చిత్రంలో నటించింది. ప్రపంచ ప్రఖ్యాత గుండె మార్పిడి శస్త్ర చికిత్సకారుడు ప్రొఫెసర్ క్రిస్టియన్ బెర్నార్డ్‌తో కలసి ఆమె ఒక టెలివిషన్ చిత్రంలో నటించింది. ఈ చిత్రాన్ని లోగడ హాలీవుడ్‌లో పని చేసిన డైరెక్టర్ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం పశ్చిమ జర్మనీలో రెండున్నర మిలియన్ మార్క్‌ల ఖరీదుతో తయారైంది. డాక్యుమెంటరీ మాదిరి చిత్రం.

మదర్ ఇండియా

జగ్గయ్య, శోభన్‌బాబు, నాగభూషణం, వి. నిర్మల, రేఖ, రమాప్రభ ప్రభృతులు నటిస్తున్న ఈ చిత్రాన్ని చాణక్య డైరెక్టు చేస్తున్నారు. సంగీతాన్ని ఎస్. రాజేశ్వరరావు సమకూరుస్తున్నారు. జమున నర్గీస్ ధరించిన పాత్రను ధరిస్తాంది.

చిత్రంలోని అయిదురోళ్ళు పూర్తి అయ్యాయి. అయితే జమునకు నిండు చెలలు రావడంతో షూటింగ్ కొంతకాలం ఆగిపోవలసి వచ్చింది. చిత్రానికి యింకా నిర్మాతలు పేరు పెట్టలేదు.

"ఏకవీర"లో ఎన్. టి. రామారావు, జమున, జూనియర్ శ్రీరంజని

యువ దర్శకులకు పశ్చిమ జర్మనీలో ప్రత్యేక దోహదం

పశ్చిమజర్మనీలో యితర దేశాలతో కలసి చిత్రాలు నిర్మించటం పట్ల, యువదర్శకులకు ప్రత్యేక ఆదరాభిమానాలు యివ్వటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కొత్తగా ఒక "ఫిల్మ్ ప్రొమోషన్ సొసైటీ" (చలనచిత్ర అభివృద్ధి సంఘం) ఏర్పాటు చేశారు. ఈ సంస్థ యువ దర్శకులకు ఆర్థిక సహాయం చేస్తుంది.

పశ్చిమ జర్మనీలో యీ సంవత్సరం ఆఖరుకు 60 ఫీచర్ చిత్రాలు తయారవుతాయి. వాటిలో సగం ఇటలీ, ఫ్రాన్స్, బ్రిటన్ మొదలైన దేశాలతో కలసి తీస్తూవున్న కో ప్రొడక్షన్స్. ఈ సంస్థ యువ దర్శకులకు ప్రోత్సాహం యివ్వటానికి కూడా కారణం వున్నది. 7600000 మార్కులు వీరికి సహాయరూపంగా యిస్తారు. కాని దురదృష్టవశాత్తు యీ యువకులు తీసే చిత్రాలు పెక్కు చిత్రాలు అని చెప్పవచ్చును. కేవలం వినోదం కోసం తీసేవి

తమిళ నాటకంనుంచి హిందీ సినిమా

తమిళంలో ప్రఖ్యాతి గన్న నాటకం కర్పూరం ఆధారంగా హిందీనటుడు సురేశ్ కుమార్ చిత్రం తీయాలని సంకల్పించాడు.

ఏప్రిల్ 20నుంచి దీనిని బోంబాయిలోని మహబూబ్ స్టుడియోలో ప్రారంభించాడు. శుకకథను పోయినవేడాది తమిళంలో చిత్రంగా కూడా తీశారు. దాని కోసం ఒక బోంపాటను రికార్డు చేయటం కూడా పూర్తి అయింది. ముకేష్, అతామంగేష్కర్‌లు పాడారు. ఈ చిత్రంలో పెద్ద తారలే వున్నారు. టాక్సీ డ్రైవర్‌గా మనోజ్‌కుమార్ అతని భార్యగా వహిదారహమాన్ నటిస్తారు. కొత్త తారమ టాక్సీ డ్రైవర్ చెల్లెలిగా పరిచయం చేయనున్నారు సంగీతం లక్ష్మీకాంత్‌ప్యారేలాల్.

బీటిల్‌కి పెళ్ళి

28 సం. ల బీటిల్ జాన్ లెన్నన్ 64 సం. ల జపాన్ వలన చిత్ర తార యోకోఓనోను వివాహం చేసుకున్నాడు. శ్రీమతి యోకో యోనోకు యిది మూడవ వివాహం. లోగడ ఆమె జపాన్ సంగీత రచయితను వివాహమాడి విడాకులు యిచ్చింది. తర్వాత ఆమె ఆంథోనీ కాక్సును వివాహమాడింది. ఆరు సంవత్సరాల కూతురు కూడా వున్నది. కాని కాక్సుకు విడాకులు యిచ్చి లెన్నన్‌ను పెళ్ళి చేసుకున్నది. పెళ్ళి జిబ్రాల్టర్‌లో జరిగింది.

అంజనా

బబిత, రాజేంద్రకుమార్‌లు నాయికా, నాయకులుగా నటిస్తున్న అంజనా చిత్రం లోని అవుట్‌డోర్ దృశ్యాలను చిత్రీకరించడానికి నిర్మాత—దర్శకుడు మోహన్‌కుమార్ కాశ్మీర్ వెడుతున్నాడు. రాజేంద్రకుమార్ పాల్గొనే బ్రహ్మాండమైన ఒక నృత్య సన్నివేశాన్ని మేఅఖరులో బొంబాయిస్టుడియోలో చిత్రీకరించడంతో చిత్రనిర్మాణం పూర్తి అవుతుంది.

ప్రేక్షకుల అభిరుచి తెలుసుకొనే మార్గం

స్టాక్‌హోమ్ నగరంలో ఒక శాస్త్రవేత్త ప్రేక్షకుల అభిరుచిని తెలుసుకునేందుకు ఒక కొత్త పద్ధతిని కనుగొన్నాడట. సినిమా పంటి వినోద ప్రదర్శన చూస్తున్నప్పుడు ఉద్రేకం ఉత్సుకత మొదలైన అనుభూతులను కలిగించుటకు ప్రేక్షకుని శరీరంలో ఉత్పన్నమయ్యే "ఆడ్రెనాలిన్" ద్రవాన్ని కొలిచినందువల్ల ఆ చిత్రం ఎట్టి ప్రభావాన్ని చూపిందీ తెలుసుకోవచ్చునని అయిన 20 మంది ఔత్సాహికులకు రకరకాల చిత్రాలను చూపి పరీక్షలు చేశాడు.

తిరుపతి పిక్చర్స్ హిందీ చిత్రం

తిరుపతి పిక్చర్స్‌వారి కలర్ హిందీచిత్రం వాహినీస్టుడియోలో చిత్రీకరింపబడుతోంది. జితేంద్ర, తీనాంజలా వార్కర్, ప్రాణ్‌లు ఇందులో ప్రధానభూములను పోషిస్తున్నారు. ఎవర్గ్రీన్ కుటుంబం (సంపన్న కుటుంబం) అనే తెలుగుచిత్రం ఆధారంగా ఈ చిత్రాన్ని తిరుపతి పిక్చర్స్ నిర్మిస్తున్నారు. టి. ఆర్. రామన్న దర్శకుడు, లక్ష్మీకాంత్—ప్యారేలాల్‌లు సంగీతదర్శకులు

"జీ రాత్రేరీ గలీమేం"

"మేరీ మహబూబ్ జాయేగీ" చిత్రం తీసిన మంగల్‌రామ్ ప్రొడక్షన్సు వారు శశికపూర్‌తో మరో చిత్రం తీస్తున్నారు. చిత్రం పేరు జీనాతెరిగలీమేం...." ఇందులో కథానాయిక బబితాకాదు సయితాబానో. తన్నుదుటుమాత్రం ప్రకాశ్ మెహ్రా. ఇంకా ఓం ప్రకాశ్, జానీవాకర్, లలితా పవార్, సుజోయా, ఇందిరా బాలన్ క్రిష్ణా, బి. బి. భల్లా మొదలైనవారు నటిస్తున్నారు.

ప్రేక్షకుల అభిరుచి

ప్రఖ్యాత రాక పుష్పుర్తి కుమార్తె జానకీ పిక్చర్స్‌లో ప్రవేశించింది. తమిళ చిత్రం "నాన్ పిడు" అనే చిత్రంలో నటిస్తున్నది. ఈ చిత్రంలో యింకా శివాజీ, పద్మిని మొదలైన హేమాహేమీలు నటిస్తున్నారు.

"కిడలడు... దలడు"లో నాగేశ్వరరావు, రాజేశ్వరి

'లైలా'గా నిరీక్షా

ప్రొడ్యూసర్, డైరెక్టర్ కె. యూసిఫ్ తీస్తున్న లవ్ అండ్ గాడ్ ప్రేమా మరియు దైవం అనే చిత్రం తిరిగి ప్రారంభించాడు. ఇది ఆగిపోయి చాలా కాలమైంది. 1964 లో గురుదత్ మరణంతో యీ చిత్రంలో మజ్నూ వేషానికై యూసిఫ్ అన్వేషణ సాగించాడు. 'నిమ్మా'ని లైలాగా చూపించటానికి నిర్ణయించుకున్నాడు. మజ్నూ వేషానికి చివరకి వంజీవ్‌కుమార్‌ను ఎన్నిక చేసుకున్నాడు. ఉడ్ మందంలో యీ చిత్రం యొక్క అవుట్ డోర్ షూటింగ్ తీస్తున్న ఆసిఫ్ అటు తర్వాత కొంత షూటింగు ఈజిప్టులోను కొంత యింటీరియర్‌లోను చేస్తాడు. చివరకు ఇంగ్లండ్ వెళ్లి అక్కడ కెమాక్సు తీస్తాడు. లైలా మజ్నూల ఆత్మలు అలా అలా ఆకాశంలోకి లేచి స్వర్గానికి పోవటం అక్కడ చిత్రీకరించాడు. ఇతర పాత్రలో ఆగా, ప్రేమ్, లలితాపవార్ మొదలైన వారు నటిస్తారు. సంగీతం నౌషాద్, సినోగ్రాఫీ ఆర్. డి. మాథుర్.

రాజేంద్రనాథ్

ఆ మధ్య పెద్ద కారు ప్రమాదంలో యిరుకున్న హాస్యనటుడు రాజేంద్రనాథ్ యిప్పుడు అనువత్తినంచి బయటపడ్డాడు. దెబ్బలన్నీ మాయమైనాయి. కానిచేతికి యింకాకట్టువున్నది

దస్తక్ చిత్రానికి 2 లక్షల బహుమతి

రాజేంద్రసింగ్ బేడీ తాను తీస్తున్న దస్తక్ అనే చిత్రానికి ఫిలింఫేర్ నేషనల్‌నుంచి, 2 లక్షల రూపాయల అప్పు సంపాదించగలిగాడు. బేడీ రచయిత. ఈ సారి యీ చిత్రానికి దర్శకత్వం కూడా వహిస్తున్నాడు. సంజీవ్‌కుమార్ రేహానాసుల్తాన్ పాత నటీ కాదు లు నటిస్తున్నారు. సంగీతం మదన్ మోహన్

శ్రీలంకలో భారత్ చిత్రాలు

శ్రీలంకలో భారతీయ చిత్రాల విడుదల ప్రభుత్వం రద్దు చేసిందన్న భారతీయ పత్రికలలో వార్త వాస్తవంకాదని, హెూం మంత్రి శ్రీలంక చిత్రాల అభివృద్ధికి చేసిన సూచనలలో యింది ఒకటి మాత్రమే నని ఒక అధికార ప్రతినిధి కొలంబోలో చెప్పడం జరిగింది. అయితే కొన్ని థియేటర్‌లలో ఎమ్. జి. ఆర్. నటించిన చిత్రాలనుబాయికాట్‌చేశారు

ప్రత్యేక తెలంగాణా ఆంధ్రులకే మేలు

రంగా వివరణ: దౌర్జన్యం, ద్వేషం తగవని తెలంగాణా వాదులకు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 22 : ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకోసం పట్టుపడి చేయడంలో దురుద్దేశ్యం కాదనీ, ఆంధ్రులు పట్టు సడలిస్తే ఆ భావాన్ని విడనాడబోమనీ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా తెలంగాణా ప్రజలకు నిన్న విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రజలు విడిపోవడం అన్నివిధాల అవుతే, స్నేహంగా విడిపోవాలని కూడా శ్రీ రంగా పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు.

ప్రత్యేక తెలంగాణావాదం పట్ల తమ పార్టీ వైఖరిని వివరిస్తూ, తెలంగాణా ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నట్లయితే వారి వారి అభిమతానికి తమ పార్టీ అడ్డురాదని శ్రీ రంగా తెల్పారు. నిజానికి ప్రత్యేక తెలంగాణా ఏర్పడినట్లయితే తమకు కలిగే నష్టమేమీ ఉండదని ఆంధ్రప్రాంతం ప్రజలకు తాము చెబుతూ వచ్చామనీ, దానివల్ల "ఆంధ్ర ప్రాంతం ప్రజలకు లాభం కూడా కలుగవచ్చు"నీ ఆయన అన్నారు.

తెలుగు ప్రజలకు ఒక రాష్ట్రానికి బదులుగా రెండు రాష్ట్రాలు ఉన్నట్లయితే ఎక్కువ లాభదాయకమని విశాలాంధ్ర ఏర్పడక పూర్వమే తాము అభిప్రాయ పడ్డామనీ, దానివల్ల ఉభయ ప్రాంతాలు త్వరితంగా అభివృద్ధి చెందేనీ శ్రీ రంగా అన్నారు. విశాలాంధ్రవల్ల అనేక చిక్కులు ఉన్నాయనీ, అప్పట్లో రాజ్యసభలో తాము ఈ అభిప్రాయాలనే వ్యక్తం చేశామనీ, అప్పుడు ఆ అభిప్రాయాలు యదార్థమని బుజువైనదనీ కూడా ఆయన చెప్పారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఇటీవల కొన్నిరోజుల క్రితం ప్రస్తుత పరిస్థితులలో తమ సహకారం కోరినప్పుడు "తెలంగాణా రాష్ట్రం వచ్చి తీరుతుంది"నీ తాము చెప్పామని శ్రీ రంగా అన్నారు.

తెలంగాణా రాష్ట్రం వస్తుందు ఏర్పడుతుందని మీరు భావిస్తున్నారు? అని ప్రశ్నించగా, ఆ సంగతి నిర్ణయించుకోవలసింది రాష్ట్ర శాసనసభ, అధికారంలో ఉన్న కాంగ్రెసు పార్టీయేనని శ్రీ రంగా జవాబు చెప్పారు. తెలంగాణా ఉద్యమం స్వతస్సిద్ధమైన, నాయకత్వంపైనా ఆధారపడి అభివృద్ధి చెందగలదని ఆయన సూచించారు. తెలంగాణా వాసులు తమ కోరిక ఎంతబలమైనదో ప్రజాస్వామిక పద్ధతులలో 1972 ఎన్నికలలోగాని, ప్రత్యేక సుబాలరాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల ఏర్పాటుకై మహారాష్ట్రులు, గుజరాతీలు అనుసరించిన పద్ధతులలోగాని వ్యక్తం చేసుకోవాలని ఆయన వివరించారు.

—:o:—

తమిళనాడులో ఎన్. సి. సి. శిక్షణ

శ్రీ కరుణానిధి వివరణ

మద్రాసు, మే 22: కళాశాలలో ఎన్. సి. సి. శిక్షణను తిరిగి ప్రారంభించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం యుక్తా నిర్ణయం తీసుకోలేదని ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న పత్రికా విలేకరులకు చెప్పారు.

ఈ విషయమై కేంద్రంలో సంప్రతింపులు, ఉత్తర ప్రత్యుత్తరాలు యుక్తా జరుగుతున్నాయని ఆయన అన్నారు.

శిక్షణలో ఉన్నే ఉద్దేశ్యంలో హిందీ పదాలు వాడకానికి సరిగ్గా రాష్ట్రంలో ఒక వివాదిగా ఎన్. సి. సి. శిక్షణ నిలుపుదల చేయడం జరిగింది.

—:o:—

తమిళనాడులో పి. యు. సి. ఉచిత విద్య

మద్రాసు, మే 22 : రాబోయే సంవత్సరం బడ్జెట్‌లో ప్రాథమిక ప్రీ—యూనివర్సిటీ ఉచిత విద్య జారీ ప్రారంభమయ్యే విధంగా సంవత్సరం నుంచి అమలులోకి వస్తుందని తమిళనాడు విద్యాశాఖ మంత్రి శ్రీ ఎన్. మాధవన్ నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

పి. యు. సి. ఉచిత విద్యవల్ల కళాశాలకు వచ్చే ముప్పు నివారించి విశ్వవిద్యాలయాలలో సంప్రతించి భర్తీ చేసే పద్ధతిని ప్రభుత్వం రూపొందిస్తున్నదని ఆయన చెప్పారు.

—:o:—

మద్రాసులో రాష్ట్రపతి

మద్రాసు, మే 22 : తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి 26వ తేదీన అక్కడకు వస్తున్నారు. నగరంలో వారం రోజులు ఉంటారు. తమిళ భాషలో సదస్సు, వై. ఎం. సి. ఎ. వార్షికోత్సవాలు, రోటరీ క్లబ్ వంటి సభలు ప్రారంభోత్సవాలు కావించ గలరని భావిస్తున్నారు.

జూన్ మొదటి తేదీన బెంగుళూరు వెడతారు.

Printed and Published for Kasiswara Rao Estates Private Ltd., by S. Rajhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phones: Vijayawada 5667, 5326.

విద్యాశాఖ నిర్వాహకులకు శిక్షణ కళాశాల స్థాపన

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ రావు వెల్లడి

న్యూఢిల్లీ, మే 22 : నాల్గవ ప్రణాళికలో విద్యాశాఖ నిర్వాహకుల శిక్షణ కళాశాలను నెలకొల్పడం జరుగుతుందని కేంద్ర విద్యామంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు నిన్న తెలియజేశారు.

రాష్ట్రాలలోవిద్యాశాఖ కార్యదర్శుల రెండు రోజుల సభలో డాక్టర్ రావు ప్రసంగిస్తూ, ఈ ప్రతిపాదన ప్రణాళికా సంఘం ఆమోదించిందని, మరి మూడు చోట్ల నాలుగేళ్లలో ఈ కళాశాల ప్రారంభించబడగలదని చెప్పారు.

ఈ లోగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రాంతీయ ప్రతిపాదికపై విద్యాశాఖ నిర్వాహకులకు పునశ్చరణ గోష్ఠులు నిర్వహించవలసినదిగా విద్యా ప్రణాళిక నిర్మాణ అసియన్ సంస్థను కేంద్రం కోరిందని ఆయన తెలిపారు.

విద్యకు సంబంధించి పెద్ద గ్రంథాలయాన్ని దేశంలో నెలకొల్పాలని తాను భావిస్తున్నానని ఈ కళాశాలతోపాటు దీనిని కూడా నెలకొల్పడం జరుగుతుందని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

విద్యాశాఖ నిర్వహణకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని విద్యాశాఖ నిర్వాహకునికి ఒక పద్ధతికాని బోధనానుభవంకాని ఉన్నత మాత్రాన చాలదని ఆయన పేర్కొంటూ ఈ కళాశాలలో అన్ని స్థాయిలకు చెందిన విద్యాశాఖ నిర్వాహకులు శిక్షణ పొందగలరన్న ఆశాభావం వ్యక్తపరిచారు.

పాఠ్య గ్రంథాల ప్రమాణాలను మెరుగుపరచి అవి సరళంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చేయడానికి వీలుగా పాఠ్య గ్రంథాలు ఇతర గ్రంథాల రచయితలకు శిక్షణ జరగేలా నిర్వహించడంలో విద్యా పరిశోధన జాతీయ మండలి నాయకత్వం వహించాలని డాక్టర్ రావు కోరారు.

ఈ రంగంలో రాష్ట్రాలుకూడా చాలా కృషి చేసినవని వారి అనుభవంకూడా ఉపయోగించవచ్చునని అన్నారు.

విద్యా విస్తరణకు నాల్గవ ప్రణాళికలో తగిన నిధులు లభించవని విద్యాశాఖ కార్యదర్శులకు డాక్టర్ రావు గుర్తు చేశారు. సమాజం నుంచి నిధులు సేకరించాలని వారిని ఆయన కోరారు. తమిళనాడులో ఈ ప్రయోగం విజయవంతమైనదని అక్కడ దాతల నుంచి సుమారు 10 కోట్ల రూపాయలదాకా వసూలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

రు. 46500 టన్నుల అమెరికా విద్యుత్

వాషింగ్టన్, మే 22 : భారత్ 46500 టన్నుల విద్యుత్‌ని ఇరేము చేసిందని అధికారులు ఇక్కడ పేర్కొన్నారు.

జంటనగరాలలో జర్నలిస్టులపై బెదరింపులు

సంఘ కార్యదర్శి ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 22 : ప్రత్యేక తెలంగాణా కావాలని, సమైక్య ఆంధ్ర కావాలని ఆందోళన చేస్తున్నవారినుంచి జంటనగరాలలోని జర్నలిస్టులకు వస్తున్న బెదరింపులకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం తీవ్ర ఆందోళను వ్యక్తపరుస్తున్నదని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె.వి ఎం.పి. శ్రీనివాసరావు తెలియజేస్తున్నారు.

ఫిబ్రవరిలోనే ఇలాంటి దోరణులను సంఘం ఖండించడం జరిగింది. ఇటీవల ఒక పత్రిక విలేకరి ఇంటికి నిప్పుపెట్టడానికి యత్నం జరిగింది. ఒక హోటలింగ సభలో సమైక్య రాష్ట్రం ఒక విజయవాడ వార్తాపత్రిక ప్రతినిధిని చెప్పు చెసుకోమని బెదిరించడం జరిగింది. అనేకమంది జర్నలిస్టులకు పోలీసులపై బెదరింపులు రావడం పరిపాటియైనదన్నారు. వార్తాపత్రికలవారు పని చేసే స్వేచ్ఛ వాతావరణానికి ఈ పరిస్థితి భంగం కలిగిస్తున్నదన్నారు.

ప్రభుత్వం, ప్రజా నాయకులు వారి అనుయాయులను హెచ్చరించి ఇలా విధంగా చూడకపోతే పత్రికా స్వాతంత్ర్యం దెబ్బతింటుందన్నారు. అల్లరిమూకలను అదుపులో పెట్టడానికి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

రు. 46500 టన్నుల అమెరికా విద్యుత్

వాషింగ్టన్, మే 22 : భారత్ 46500 టన్నుల విద్యుత్‌ని ఇరేము చేసిందని అధికారులు ఇక్కడ పేర్కొన్నారు.

ఎగుమతుల పెంపుదలకు నాల్గవ ప్రణాళికలో విశేష కృషి

న్యూఢిల్లీ, మే 22 : నాల్గవ పంచవర్ష ప్రణాళిక చివరి సంవత్సరమైన 1973—74 లో 1900 కోట్ల రూపాయల మేరకు ఎగుమతుల లక్ష్యం సాధించేందుకు వివిధ ఉత్పత్తులకు సంబంధించిన వివరాల సేకరణను విదేశీ వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రారంభించింది.

ఏటా ఏడుశాతం ఎగుమతిని సూచిస్తున్న ఈ లక్ష్య సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమలు, వాణిజ్యం, కార్మిక వర్గాలు గణనీయంగా కృషి చేయవలసి వున్నది.

1967—68 లో 1119 కోట్ల రూపాయల మేరకు ఎగుమతులు చేయగా, 1968—69 లో ఇది 1353.5 కోట్ల రూపాయల మేరకు అంటే దాదాపు 12 శాతం పెరిగినది.

1960 తొలి దశలో ఎగుమతులు 4.5 శాతం పెరిగినది. దుర్భిక్షం కారణంగాను, ద్రవ్యోల్బణం, సూర్యం కారణంగాను 1965—66, 1966—67 లో తగ్గిన ఎగుమతులు 1967—68 లో 3 శాతం పెరిగినది.

నాల్గవ ప్రణాళిక కాలంలో 7 శాతం ఎగుమతులు పెరుగుదలను సాధించేందుకు గాను భారత ఉత్పత్తి ప్రతిపాదికను విస్తరించి, వైవిధ్యంగాను అధునాతనమైన, వాణ్యత, ధరలో పోటీకి తట్టుకునేట్లు చేయడం ద్వారా ఎగుమతుల పద్ధతిలో పెద్ద మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం అధికారయత్నాలు చేస్తున్నారు.

మొత్తం ప్రణాళిక కాలంలో ఎగుమతులు 9630 కోట్ల రూపాయల మేరకు పుంజుకోవని, బుంగ తిల్మానికి చెల్లించవలసిన మొత్తం 2280 కోట్ల రూపాయలనీ, అదనపు మొత్తం విదేశ ద్రవ్యం చెల్లింపులు 12330 కోట్ల రూపాయల దాకా పుంజుకోవన్న అంచనాలో ఎగుమతులు 7 శాతం పెరిగేందుకు లక్ష్యం నిర్ణయించడం జరిగింది. ప్రణాళిక కాలంలో ఎగుమతులవల్ల 8300 కోట్ల రూపాయలు, విదేశీ సహాయంవల్ల 4030 కోట్ల రూపాయలు లభించగలవని అంచనా వేయబడింది.

నాల్గవ ప్రణాళిక కాలంలో ఎగుమతులు పెంపుదలకు ఉద్దేశించిన దానిలో 63 శాతంలో టోల్ యంత్రాలు, ఇంజనీరింగు వస్తువులు, దుస్తులు, ఇనుము, రసాయనిక పదార్థాలవల్ల సాధించవచ్చని వున్నదని విదేశీ వాణిజ్య మంత్రిత్వశాఖ జరిపిన పరిశోధనవల్ల తెలుస్తున్నది. అంతర్జాతీయంగా పోటీ, ధరల తగ్గుదల దృష్ట్యా తేయాకు, జనపనార, పత్రాలు వంటి సంప్రదాయసిద్ధమైన వస్తువుల ఎగుమతులు పెరుగుదల తక్కువగా వుంటుంది.

వ్యవసాయోత్పత్తులలో తెలంగాణా, మత్స్య ఉత్పత్తుల ఎగుమతి పెరిగేందుకు, బంగాళదుంపల ఎగుమతివల్ల కూడా విదేశీ వాణిజ్య ద్రవ్యం లభ్యమయ్యే అవకాశాలున్నవి.

అంతే కాకుండా యూరోపియన్ దేశాలలో భారత వాణిజ్యం పెరుగుదల ప్రణాళికలో విధంగా నాల్గవ ప్రణాళికలో ఎక్కువగా వుండబోవచ్చు. అలాగే అంతర్జాతీయ వాణిజ్యపు ధరలను కూడా లోగడ మాదిరిగానే వుండకపోవచ్చు. మరొక అంశం జనపనార వస్తువుల వంటి ప్రధానమైన ఎగుమతులు "హోల్ ప్రొడక్ట్" వంటి సింథటిక్ వస్తువులనుంచి అధికంగా పోటీని ఎదుర్కొంటున్నవి. జనపనార వస్తువుల ఎగుమతిలో పాకిస్తాన్‌నుంచి, తేయాకు ఎగుమతిలో సింహళంనుంచి పోటీ కొనసాగుతుంది.

ప్రపంచంలో వస్తువుల ధరలు తగ్గుతున్నవి. అందువల్ల భారత ఎగుమతుల పరిమాణం పెరిగినా, సరకు విలువ తగ్గిన కారణంగా ఆదాయాలు అంత అధికంగా పెరగవు. 1968—69 లో ధరలు తగ్గుముఖం చూపిన వస్తువులలో తేయాకు, కాగితం, తెలంగాణా, కాఫీ, అభ్రకం, పొగాకు, పత్తి వస్తువులు, నూలు, నూడి ఉన్ని చక్కెర, అయిదం వంటివి కలవు.

—:o:—

అజర్‌బైజాన్‌లో 164 సం॥ వృద్ధుడు

న్యూఢిల్లీ, మే 22 : అజర్‌బైజాన్‌కు చెందిన షిరాలి మిస్లిమోవ్ అనే రైతు నిన్న 164 వ జన్మదినోత్సవం జరుపుకొన్నట్లు టాస్ తెలియచేసింది.

గత పదిహేడు అంతా ఆయన ఆరోగ్యంలో ఏ మాత్రం ఒడుదుడుకు కన్పించలేదని మిస్లిమోవ్ అంతరంగిక వైద్యుడు పావ్లోగ్లస్ పిరిలియేవ్ తెలియచేశారు.

షిరాలి మిస్లిమోవ్ ఇప్పటికీ ప్రతిరోజూ ఎక్కువసేపు ఆరు బయట గడుపుతారు. రోజూ పొలంగట్టులు వంద్ద లోటులో కృషి చేస్తారు. మంచి ఆకలితో ఆరోగ్యంగా వుంటారు.

షిరాలి మిస్లిమోవ్, అజర్ బైజాన్‌లోని 183 మంది అతి వృద్ధులలో ఒకరు. ఈయన కుటుంబంలో 195 మంది సభ్యులు వున్నారు. గత పదిహేడు ఈయనకు 8 మంది మునిమనుమలు పుట్టారు.

—:o:—

శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన ప్రారంభోత్సవం

బెంగుళూరు, మే 22 : గడ్డకం, కొంతలు, కమ్యూనికేషన్లు మొదలయిన వాటికి సంబంధించిన 154 ప్రదర్శన వస్తువులు చిత్రాలు గల కొత్త గ్యాలరీని విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, సాంకేతిక ప్రదర్శనశాలలో కేంద్ర మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు : ఉ. 7.00 మ. 1.50, సా. 7.00. ఆంగ్లంలో వార్తలు : ఉ 6.40, 8.15 మ. 1.30, సా. 6. రా. 9.00

శనివారం, మే 4

హైదరాబాద్ ఎ

405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.35 భక్తిరంజని 7.15 సంగీత శిక్షణ 7.30 గానసుధ 7.45 సంకీర్తనం 7.55 సూక్తిసుక్తావళి 8.30 విజయవాడ వార్తలు

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వాద్యబృందం 1.40 చిత్రసీమ 2.00 సీరియల్ 2.30 బాలానందం

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయ దారులకు 6.30 గ్రామసీమలు 7.15 తెలుగు బాట 7.30 చిత్రసీమ 7.45 "సప్తభుజంగాలు" నాటిక 8.00 నాదస్వరం 8.30 కె. వుప్పు 9.15 సమస్యాపూర్తి 9.30 అ. భా. సం. కార్యక్రమం 11.05 జనగణమన.

హైదరాబాద్ బి

కడప: 333.3 మీ
విశాఖపట్నం: 322.6 మీ
సా. 5.55 నుండి రా. 10.35 వరకు

283 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 ప్రాదేశిక సంగీత్ 7.00 భక్తిగీత్

మ. 2.00 చిత్రబిబ్ 2.20 కన్నడ కార్యక్రమం 2.45 సంగీత కార్యక్రమం

రా. 8.00 కాష్టతరంగ్ 8.25 కాష్టతరంగ్ 9.00 చిత్రబిబ్ 10.00 పాశ్చాత్య సంగీతం 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని 6.45 మాధ్యసుక్తావళి 6.50 పాటలు 7.15 సంగీత శిక్షణ 7.30 పాలపిల్లి 8.30 పి. సత్యనారాయణ

మ. 12.30 కార్మిక కార్యక్రమం 1.00 వాద్య బృందం 1.40 పిల్లలపాటలు

సా. 5.30 పి. సత్యనారాయణ 6.15 రాజదాస్ కీర్తనలు 6.25 వ్యవసాయదారులకు 6.30 క్షణిక 7.15 సంబీరం 7.45 "సప్తభుజంగాలు" నాటిక 8.00 గాంధీ అడుగుజాడల్లో సదస్సు 8.15 ఢిల్లీ నుండి రిలే 8.25 ప్రాదేశిక సంగీత 9.15 సమస్యా పూరణం 9.30 అ. భా. సం. కార్యక్రమం 11.05 జనగణమన.

మద్రాసు ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతాముత్సం 7.30 ఏ. మయూరపల్లి, ఏ. కౌశల్య 8.00 వయొలిన్ యుగళం 9.15 వేణుగోపాల అయ్యర్ 9.45 ఏ. మయూరపల్లి, ఏ. కౌశల్య 10.15 సితార్, వేణువు 10.30 సంధ్యరాగం

మ. 12.00 వేణుగోపాలఅయ్యర్ 12.30 వేణువు 1.00 జానకీ స్వామినాథన్ 1.30 సితారాసనం 1.40 వాద్యగోష్ఠి

సా. 5.00 వేణువు 6.30 వాల్గ మయూరపల్లి 6.45 చిత్రగానం 8.00 "పతివ్రత" 9.15 వాద్య సంగీతం 9.30 అ. భా. సం. కార్యక్రమం 11.00 జనగణమన.

మే 28 విడుదల!
(ఉదయం ఆటతో ప్రారంభం)

26-5-1969. ఉదయం 9-50 గం॥ నుండి అడ్వాన్సు బుకింగ్ కలదు.

శ్రీరాజ్ ఆర్ట్ ఫిలింస్ సవినయంగా సమర్పించు

విచిత్ర కుటుంబం

'నటరత్న'గా పద్మశ్రీ ఎన్.టి.రామారావు అపూర్వము-అద్వితీయమైన పాత్ర పోషణ నిర్వహించిన

188వ చిత్రం.

హీరోలు: భీమిడిపాటి రాధాకృష్ణ పాటలు: డా॥ సి. నారాయణరెడ్డి సంగీతం: టి. వి. రాజు కెమెరా: ఆర్. సంపత్

దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు నిర్మాత: వి. కె. పి. సుంకవల్లి

ఆంధ్ర-సీడెడ్: విజయా సైజాం: ఉషా ఫిలింస్

VIJAYA

వివరములకు: 8/4, నుంగంబాకం హైరోడ్డు, మద్రాసు-34.